RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

మల్కాజిగిరి MALKAJGIRI | సంపుటి : 3 VOLUME : 3 | సంచిక : 48 ISSUE NO : 48 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ EDITOR : MERUGU CHANDRAMOHAN | బుధవారం, ఆగస్టు, 6, 2025 Wednesday, August, 6, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- PAGES : 8 RS : 4 /-



## అద్వానీ రికార్డు బ్రేక్

### అత్యధిక కాలం హోంమంత్రిగా

## అమిత్ షా

న్యూఢిల్లీ, : ప్రధానిగా నరేంద్ర మోదీ సరికొత్త రికార్డు సృష్టించినట్లుగానే హోంమంత్రి అమిత్ షా కూడా అత్యధిక కాలం హోంమంత్రిగా రికార్డు సృష్టించారు. ఎలాంటి విరామం లేకుండా దేశాన్ని అత్యధిక కాలం పరిపాలించిన ప్రధానిగా ఇందిరాగాంధీ పేరుతో ఉన్న రికార్డును మోదీ అధిగమించారు. మోదీ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం ఓ సరికొత్త రికార్డు నెలకొల్పారు.



## తెలంగాణ స్థానికతపై సుప్రీంలో

# విచారణ

### రెండేళ్లు బయట ఉన్నంత మాత్రాన స్థానికేతరుడా?
### ప్రభుత్వ తీరును ప్రశ్నించిన చీఫ్ జస్టిస్ గవాయ్
### తీర్పును రిజర్వ్ చేసిన ధర్మాసనం

న్యూఢిల్లీ,ఆగస్టు5 : తెలంగాణ స్థానికత వ్యవహారంపై సుప్రీం కోర్టులో విచారణ ముగిసంది. దీనిపై తీర్పును ధర్మాసనం రిజర్వ్ చేసింది. పదో తరగతి తర్వాత రెండేళ్లు బయట ఉంటే స్థానికత వర్తించదన్న రాష్ట్ర ప్రభుత్వం ఉత్త ర్వులపై పలువురు విద్యార్థులు హైకోర్టును ఆశ్రయించారు. విద్యార్థుల పిటిషన్‌పై విచారించి.. తగిన నిబంధనలు రూపొందించా లని హైకోర్టు తీర్పు ఇచ్చింది. స్థానికత అంటే ఏమిటి? ఎవరు దీని పరిధిలోకి వస్తారు? అందుకు ఉన్న పరిమితులపై మార్గదర్శకాలు జారీ చేయాలని హైకోర్టు తీర్పులో పేర్కొంది. దీంతో హైకోర్టు తీర్పును విద్యార్థులు సుప్రీంలో సవాల్ చేశారు. ఈ పిటిషన్లపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వం లోని ధర్మాసనం విచారణ చేపట్టింది.రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు.



## అమెరికా నిర్ణయం..

# ఐరోపాకు ప్రాణసంకటం

### అణుఒప్పందం నుంచి రష్యా ఔట్

ఢిల్లీ,:రష్యాను బెదిరించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకొన్న ఓ తొందరపాటు నిర్ణయం ఐరోపా దేశాలకు ప్రాణసంకటం గా మారనుంది. మధ్యశ్రేణి క్షిపణులను మోహరించకుండా మాస్కో–వాషింగ్టన్‌ల మధ్య ఉన్న ఐఎన్ఎఫ్ (ఇంటర్మీడియట్ రేంజి న్యూక్లియర్ ఫోర్స్ (ట్రీటీ) ఒప్పందాన్ని ఇక ఏమాత్రం అనుసరించబోమని రష్యా ప్రకటించింది. పశ్చిమదేశాలు తమ జాతీయ భద్రతకు నేరుగా ముప్పును సృష్టించాయని ఆరోపించింది. ఈక్రమంలో ఒప్పందాన్ని అనుసరించే పరిస్థితులు లేవని తేల్చిచెప్పింది. ఈమేరకు రష్యా విదేశాంగశాఖ ఓ ప్రకటనను విడుదల చేసింది. తాము కొన్నిరకాల క్షిపణులను మోహరించకుండా విధించుకొన్న ఆంక్షలను ఇక పాటించబోమంది.



## కాశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్

# కన్నుమూత

న్యూఢిల్లీ,ఆగస్టు5 : జమ్మూకశ్మీర్ (మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ కన్నుమూశారు. అనారోగ్యం కారణంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మంగళవారం మృతి చెందినట్లు– సన్నిహిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల ఆయన నివాసాల్లో సోదాలు జరిపి, సీబీఐ ఛార్జ్‌షీట్ దాఖలు చేసిన సంగతి తెలిసిం దే. ఆ సమయంలో అస్వస్థతకు గురైన సత్యపాల్ మాలిక్ ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది.



## బిఆర్ఎస్ అవినీతికి..

## కాళేశ్వరం పెద్ద

# ఉదాహరణ

### అన్ని విషయాలు అసెంబ్లీలో పెట్టి చర్చిస్తాం
### బుకాయింపు రాజకీయాలు చేస్తే ప్రజలు ఊరుకోరు
### మంత్రి పొంగులేటి ఘాటు హెచ్చరిక



ఖమ్మం,తెలంగాణ దిశ: కాళేశ్వరం ప్రాజెక్టుకు గత కేబినెట్ అను మతులు ఉన్నాయ నడం అవాస్తవం అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అవినీతికి ఈ ప్రాజెక్ట్ పెద్ద ఉదాహరణ అని అన్నారు. బిఆర్ఎస్ నేత లు ఇంకెంతకాలం ప్రజలను మభ్య పెడతారని అన్నారు. ఈ సందర్భ ంగా పొంగులేటి మాట్లాడుతూ.. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఏం చేశారన్నది కమిషన్ నివేదికలో స్పష్టం గా ఉందని తెలియజేశారు. బిఆర్ఎస్ నేతలు కంగారుపడొద్దని అన్ని వివరాలు అసెంబ్లీ ముందు ఉంచుతామని చెప్పారు.

# ఇచ్చిన హామీలు అమలుచేస్తున్నాం

### చేతల ప్రభుత్వమని చేసి చూపుతున్నాం
### ఐటీ, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు



**మేడ్చల్,,తెలంగాణ దిశ:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని తెలంగాణ ఐటీ–, పురపాలక శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, మాటలతో కాకుండా పనుల చేసి తమది చేతల ప్రభుత్వమని చెబుతున్నామని అన్నారు. మేడ్చల్ పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలోని ఐదు మండలాల లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, కలెక్టర్ మనుచౌదరితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తమది మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని చెప్పారు. పేదవాడు ఆత్మగౌరవంతో బతికేలా రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం అందజేస్తున్నా మన్నారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలో 40 వేల రేషన్ కార్డులు అందించామని.. మరో 60 వేల దరఖాస్తుల పరిశీలన పూర్తికాగానే అందజేస్తామన్నారు. భారత రాష్ట్ర సమితి హయాంలో 'మీ సేవ' కేంద్రాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీ– హామీలను నెరవేర్చడంలో సఫలీకృతమయ్యామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థుల కోసం స్కిల్ యూనివర్సిటీ–లు ఏర్పాటు– చేసి వారికి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నట్లు– తెలిపారు.



### ఎర్రకోటలోకి ప్రవేశించేందుకు యత్నించిన

## బంగ్లాదేశీయులు..

### ఐదుగురు అరెస్ట్

న్యూఢిల్లీ: ఎర్రకోటలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించిన ఐదుగురు బంగ్లాదేశీయులను పోలీసులు అరెస్టు చేశారు. వారందరిని అక్రమ వలసదారులుగా గుర్తించామని పోలీ సులు వెల్లడించారు. నిందితులంతా 20 నుంచి 25 ఏండ్ల వయస్సులోపువారేనని చెప్పారు. ఢిల్లీలో రోజువారీ కూలీలుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారివద్ద బంగ్లాదే శ్‌కు సంబంధించిన పలు పత్రాలను స్వాదీనం చేసుకున్నా మన్నారు. ఈ ఘటనపై లోతుగా దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. కాగా, గురుగ్రామ్‌లో అక్రమంగా నివాసముం టున్న పది మంది బంగ్లా జాతీయులను పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. వారివద్ద లభించిన పత్రాలను బట్టి బంగ్లాదేశీయులుగా నిర్ధారించారు.



## కాళేశ్వరం కక్షసాధింపు

# కమిషన్

- కెసిఆర్‌ను ఇబ్బంది పెట్టే లక్ష్యంతో విచారణ
- అసెంబ్లీలో చర్చకు పెడితే ప్రభుత్వాన్ని చీల్చి చెండాడుతాం
- తుమ్మడిహట్టి వద్ద నీళ్లు లేవని కేంద్రమే చెప్పింది
- తెలంగాణ భవన్‌లో హరీష్ రావు ప్రజెంటేషన్
- ఇదంతా కుట్రల నివేదిక అని కొట్టి పారేసిన హరీష్ రావు

హైదరాబాద్,తెలంగాణ దిశ: కాళేశ్వరం ప్రాజెక్టుపై వచ్చిన తాజా నివేదికను మాజీ మంత్రి హరీష్ రావు తీవ్రంగా ఖండించారు. గత 20 నెలలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి రాజకీయ కక్ష లు సాధించేందుకే కమిషన్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. డబ్బు లు దంచుకోవడానికీ, ప్రతిపక్షాలపై కేసు లు పెట్టడానికీ ఈ కమిషన్‌లు సాధనంగా మారాయని అన్నారు. తెలంగాణ భవన్ లో కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఒక రిపోర్ట్, బీఆర్ఎస్ రజతోత్సవ సభ ముందు ఒక రిపోర్ట్, స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇంకో రిపోర్ట్.. ఇవన్నీ కుట్రలో భాగం. మాకు నోటీసులు రాకముందే మీడియాకు లీకులు ఇచ్చారు. 60 పేజీల రిపోర్ట్ కుట్రతో బయట పెట్టారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు

**- రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ**
**- అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్**
**- రాష్ట్ర ఐటి శాఖ, జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడమే ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవరాల శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. మంగళవారం మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలంలోని అత్వెల్లిలో గల జిఎన్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరిలతో కలిసి లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డులు పంపిణీ చేయడం శుభ సూచకమని అన్నారు. తదనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులు ఇస్తున్నామని అన్నారు. అలాగే రాష్ట్రంలో రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరమని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులందరికీ శుభాకాంక్షలు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప వాళ్ళే సన్న బియ్యం తినేవారు, ప్రస్తుత పేదలు కూడా సన్న బియ్యం తినాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ కార్డులపై ఒక్కొక్కరికి సుమారు 6 కేజీల చొప్పన సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత పాలకులు గత 10 సంవత్సరాలుగా అనేక మంది రేషన్ కార్డుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు ఆ పరిస్థితులు లేవని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రాజకీయాలకతీతంగా రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. ఇప్పటి వరకు రేషన్ కార్డులు రాని వారు నేరుగా మీ–సేవా కేంద్రంలో దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. రాలేదని నిరుత్సాహ పడవద్దని సూచించారు. జిల్లాలోసుమారు 40,082 వేల కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని, పాత రేషన్ కార్డులలో కొత్తగా సభ్యులను చేర్చడం, పేర్లు తొలగించడం వంటి మార్పులతో దాదాపు 82 వేల రేషన్ కార్డులను, మొత్తం 1 లక్ష 22 వేల కార్డులు పంపిణీ చేశారు. అతి త్వరలో ఇంకో 60 రేషన్ కార్డులను సిద్ధం చేసి, పంపిణీ చేస్తామని మంత్రి పేర్కొన్నారు. సుమారు 2 లక్షల రేషన్ కార్డులను జిల్లాలోని లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. పంపిణీ చేసిన రేషన్ కార్డుతో పాటు ఆరోగ్య శ్రీ కార్డు కూడా అమలు అవుతుందని తెలిపారు. రేషన్ డీలర్లు రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం ఇచ్చే సమయంలో ఎలాంటి పొరపాట్లు తావులేకుండా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామని, ఇందులో భాగంగా ఒక్కొక్కటిగా నిరంతరంగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే ఇచ్చిన వాగ్దానంతో అర్హులైన అందరికీ పథకాలు అందిస్తూ ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ కార్యక్రమాలు చేస్తున్నామని, ఆర్థిక వ్యవస్థను మెరుపరుస్తున్నామన్నారు. అర్హులైన 3 లక్షల 75 వేల మంది లబ్దిదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, ఇందుకు గాను ఇప్పటి వరకు దాదాపు రూ. 200 కోట్ల మేరకు ప్రభుత్వం ఖర్చు చేసిందని అన్నారు. అలాగే మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా ప్రయాణం కల్పిస్తున్నామని, తద్వారా మహిళలు రాష్ట్రంలో ఎక్కడికైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చని అన్నారు. ఉచిత బస్సు వల్ల మహిళలకు డబ్బులు ఆదాఅవుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో విద్యను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించాలననే లక్ష్యంతో ప్రతి జిల్లాకు రూ. 200 కోట్లు ఖర్చుచేసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హాస్టల్స్ ను నిర్మిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది ప్రజలు వచ్చి నివసిస్తున్నారని, అందరికి వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జనాభాకు నీటి ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను హైదరాబాద్ తరలించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రితో పాటు పక్కా ప్రణాళికతో ముందుకు పోతున్నామని తెలిపారు. అలాగే డ్రైనేజీతో పాటు అన్ని మౌళిక వసతులు కల్పించేందుకుకృషి చేస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి నిరు పేదకు ప్రతి నియోజకవర్గంలో పారదర్శకంగా 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

ఈ సందర్భంగా శాసన మండలి సభ్యులు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం మహిళల ఆర్థిక స్వాలంబనకు వడ్డీలేని రుణాలు ఇస్తున్నామని అన్నారు. రైతులకు రైతు భరోసా, రుణమాఫీ చేశామని తెలిపారు. గృహజ్యోతి పథకం, గ్యాస్ పథకం, ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో ఎక్కడ కూడా రాజీ పడకుండా అర్హులను గుర్తించి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. పేదలు సంతోషంగా ఉండాలనే రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని, అర్హత కలిగిన ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే తిరిగి దరఖాస్తు చేసుకోవాలని చీఫ్ విప్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి మాట్లాడుతూ నూతన ఆహార భద్రతా కార్డుల కోసం జిల్లాలో అధిక మొత్తంలో దరఖాస్తులు వచ్చాయని, పరిశీలించి అర్హులైన వారికి రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని తెలిపారు. పాత రేషన్ కార్డుల్లో నూతనంగా లబ్ధిదారులను చేర్చామని అన్నారు. రేషన్ కార్డులు కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సన్న బియ్యం సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా సుమారు 618 రేషన్ షాపులు ద్వారా దాదాపు 15 వేల మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ప్రతి నెల అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం సరఫరా చేస్తున్నారన్నారు, మన దగ్గర పండించే బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేయడం అభినందనీయమని అన్నారు. ధాన్యం కొనుగోలుకు ఐకెపి మహిళా సంఘాలకు అప్పగించడం ద్వారా వారికి ఆర్థికంగా లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళ అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నందని, వాటిని ఉపయోగించుకొని మహిళలు ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగాలబ్ధిదారులకు దాదాపు కోటి రూపాయల కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో గంధ్రాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నర్సింహులు యాదవ్, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, కీసర ఆర్‌డిఓ ఉపేందర్ రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస రెడ్డి, శామీర్ పేట్ తహాశీల్దార్ యాదగిరి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రేషన్ కార్డుల లబ్దిదారులు తదితరలు పాల్గొన్నారు.



## స్వాతంత్ర్య దినోత్సవానికి సర్వం సిద్ధం చేయాలి

**- కలెక్టరేట్ లో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు...**
**- మేడ్చల్ జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి**






**మేడ్చల్ కలెక్టరేట్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :** కలెక్టరేట్ ఆవరణలో ఈ నెల 15వ తేదిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లా కలెక్టర్ మంగళవారం ఏర్పాట్లను సమర్పించారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను తిలకించేందుకు హాజరయ్యే వారితో పాటు ముఖ్య అతిథి, అధికారులు, సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు వచ్చే అతిథికి పోలీసుల గౌరవ వందనంతో పాటు బందోబస్తు ఏర్పాట్లను చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. పెరేడ్ మైదానంలో షామియానా, కుర్చీలు, బారికేడింగ్ ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. అతిథి ప్రసంగించే చోటుతో పాటు వేదిక వద్ద రంగు రంగుల పుష్పాలతో అలంకరించాలని ఉద్యానవన శాఖ అధికారులకు సూచించారు. దీంతో పాటు ఆరోజున విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని విద్యుత్తు అధికారులకు సూచించారు. మైక్, సౌండ్ బాక్సులను ఏర్పాటు చేయాలని ఐ అండ్ పిఆర్ అధికారులకు వివరించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులచే దేశభక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరచిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందచేసేందుకు అన్ని శాఖల అధికారుల వివరాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు, లోటుపాట్లు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి విజయవంతం చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, కలెక్టరేట్ పరిపాలన అధికారి రామ్ మోహన్, పోలీస్ అధికారులు సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిశుభ్రమైన పౌష్టికాహారాన్ని అందించాలి

**- ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలలి...**
**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి....**



**కుషాయిగూడ, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడలో నిర్వహిస్తున్న తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్, బాలికల జూనియర్ కళాశాల కుత్బుల్లాపూర్ వసతి గృహాన్ని మంగళవారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారని రికార్డులు పరిశీలించారు. స్టోర్ రూమ్ ను వంటగదిని, ఆహారాన్ని పరిశీలించారు. విద్యార్థుల స్టడీ అవర్ ను పరిశీలించారు. ఏఏ సబ్జెక్ట్ లు ఎలా సిద్ధమవుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఆటలు ఆడుతారని అడిగారు. భవిష్యత్తులో మీరేం అవుతారని, మీ ఆశయం ఏమిటని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిత్వ వికాసం పెంపొందించే మంచి మాటలు విద్యార్థులకు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి ఒత్తిడి లేకుండా చదవాలని సూచించారు. వెనుకంజలో ఉన్న సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని తెలిపారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని అన్నారు. మానసిక ఒత్తిడికి గురికావద్దని సూచించారు. హైస్కూల్ విద్యార్థుల భవిష్యత్తుకు తొలిమెట్టు అని, భవిష్యత్ లక్ష్య సాధనకు దిక్సూచి అని తెలిపారు. మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం, స్నాక్స్ అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధికారి కాంతమ్మ, కాప్రా తహసిల్దార్ సుచరిత, ప్రిన్సిపల్ సునీత రాణి తదితరులు పాల్గొన్నారు.



## ఒకేషనల్ గ్రూపులంటే ఎందుకంత చులకన : బిఎస్ఎఫ్ఐ



**భద్రాచలం, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :** చర్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద బిఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఒకేషనల్ గ్రూపులో చదివే విద్యార్థులను పనికిమాలిన వాళ్లు అని అవమానించిన చర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎఫ్ఐ చర్ల మండల అధ్యక్షులు కొట్టే నవీన్ మాట్లాడుతూ కాలేజీలోని ఒక విద్యార్థిని ఈటీ గ్రూపుకు చేంజ్ చేయాలని కోరగా గ్రూపు చేంజ్ చేయకపోగా ఆ ఒకేషనల్ గ్రూపులన్నీ పనికిమాలిన గ్రూపులని ఆ గ్రూపులో చదువుతున్న విద్యార్థులు మెరిట్ స్టూడెంట్స్ కాదని, చదువు రానివారు మాత్రమే ఆ గ్రూపులో చేరతారని బిలో యావరేజ్ స్టూడెంట్స్ మాత్రమే ఆ గ్రూపులో ఉంటారని ఆ గ్రూపుల వల్ల ఎటువంటి ఉపయోగం లేదని అనడం ఆశ్చర్యకరమన్నారు. అవి చెత్త గ్రూపులని కమిషనర్ కూడా మాతో అంటున్నాడని, బాధ్యత గల పోస్టులో ఉండి తన కాలేజీలో ఉన్నటువంటి ఒకేషనల్ కోర్సుని మంచి గ్రూపు కాదని చెప్పడం అత్యంత దుర్మార్గమన్నారు. విద్యార్థులను అదేవిధంగా ఆ గ్రూపుకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయులను కూడా ఘోరంగా అవమానించినట్లేనని మండిపడ్డారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి విచారణ జరిపించాలని సంబంధిత ప్రిన్సిపాల్ పై కఠిన చర్యలు తీసుకొని విద్యార్థులను ఉపాధ్యాయులను అవమాన భారం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు నారాయణ, బిఎస్ఎఫ్ఐ చర్ల మండలం నాయకులు సంతోష్ రాజేష్ , ప్రతాప్ రెడ్డి, బాలు, జగదీష్, సాయి, సుజిత్ , భగత్ సింగ్, ధనుష్ తేజ, తదితరులు పాల్గొన్నారు.

## కాప్రా సర్కిల్ అభివృద్ధికి రూ.5.55 కోట్ల నిధులను మంజూరు





**కుషాయిగూడ, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**కాప్రా సర్కిల్ అభివృద్ధికి రూ. 5.55 కోట్ల నిధులు మంజూరైనట్లు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జీ మందుముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. మంగళవారం కుషాయిగూడ మార్కెట్ లో జరిగిన సమావేశంలో మార్కెట్ అభివృద్ధికి రూ. 55 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. స్మశాన వాటికల అభివృద్ధితో పాటు మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరైనట్టు తెలిపారు. శిథిలావస్థకు చేరిన కుషాయిగూడ మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ. 55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు. కాప్రా డివిజన్‌లోని సాయిబాబానగర్‌లోని హిందూ శ్మశాన వాటిక, ముస్లీం శ్మశానవాటిక, క్రిష్టియన్ శ్మశాన వాటిక, ఎల్లారెడ్డి గూడ, వంపుగూడలోని హిందూ శ్మశాన వాటిక, వంపుగూడ ముస్లీం శ్మశాన వాటిక, అమ్ముగూడ శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులకు రూ. 5 కోట్ల నిధులు మంజూరైనట్లు ఆయన తెలిపారు. ఈ నిధులతో కనీస సౌకర్యాలు లేని శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి యాదవ్, స్వర్ణరాజు శివమణి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి ధనపాల్ రెడ్డి, సీతారామ్ రెడ్డి, కొత్త అంజి రెడ్డి, రాజేందర్, డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, కేశెట్టి ప్రసాద్, విఠల్ నాయక్, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, పాకాల రాజు, నాగ శేషు, నాగరాజు, పూర్ణ యాదవ్, మల్లారెడ్డి, పవన్, మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఎం. రాజిరెడ్డి, బి. రవి నాయక్, బి రాములు నాయక్, భూపతి వెంకటేష్ గుప్తా, పుట్ట రవీందర్, సూర్య కుమార్, ఏర్వ సుధాకర్, రఘు, బెల్లం కృష్ణ, డి మహేష్, పి. నర్సింహ రెడ్డి, కట్ట శ్రీనివాస్, కమ్మల్లా యాదగిరి, కొడారి సందీప్, బండారి ఆంజనేయులు, ఎం. కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## చీర్యాలలో తడి, పొడి చెత్తపై అవగాహన

**కీసర, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని చీర్యాల గ్రామంలోని సిలికాన్ వెంచర్, గణేష్ టౌన్ షిప్ లలో మంగళవారం తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వందరోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంటి ప్రాంగణంలో మొక్కలు నాటాలని కోరారు.



## సంపాదకీయం

# లే ఆఫ్స్ సీజన్

రప్పా.. రప్పా.. ఇటీవల చాలా ఫేమస్ అయిన డైలాగ్ ఇది. పుష్ప2 సినిమాలోని ఈ డైలాగ్ ఇటీవల రాజకీయాల్లో వాడుతున్నారు. ఇప్పుడు ఇదే డైలాగ్ ఐటీ కంపెనీలను కూడా తాకింది. ఆటోమేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విశ్వరూపం చూపిస్తూండటంతో ఐటీ రంగంలో అనిశ్చితి ప్రారంభమయింది. దిగ్గజాలు కూడా ఉద్యోగుల్ని భారీగా తొలగిస్తున్నాయి. ఏఐ రంగంలో నియామకాలు చేపడుతున్నాయి. లే ఆఫ్స్ చేయకుండా ఆపలేకపోతున్నామని సుందర్ పిచాయ్, సత్యానాదెళ్ల లాంటి వారు ఆవేదన చెందుతున్నారు. ఆ ప్రక్రియ ఇప్పుడు ఇండియాకూ పాకినట్లుగా కనిపిస్తోంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తన మ్యాన్ పవర్‌లో రెండు శాతాన్ని తగ్గించుకోవాలని నిర్ణయించుకుంది. దీంతో ఇండియా ఐటీ రంగంలోనూ లే ఆఫ్స్ భయం ప్రారంభమయింది.టీసీఎస్ లో ఆరు లక్షలకు మందికిపైగా ఉద్యోగులు ఉన్నారు. వీరిలో పన్నెండు వేల మందికి లేఆఫ్స్ ప్రకటించనుంది. ఇందకు ముందే టీసీఎస్ ఓ విధానపరమైన నిర్ణయం తీసుకుంది. అత్యధిక కాలం బెంచ్ పై ఉండే ఉద్యోగుల్ని పంపించేయాలని డిసైడ్ అయింది. బెంచ్ పై ఉండేవాళు .. తమ స్కిల్స్ ను ఎప్పటికప్పుడు అప్డేట్స్ చేసుకునే అవకాశం కంపెనీ ఇస్తుంది. దాని ప్రకారం అప్ డేట్ చేసుకుని ఏదో ఓ ప్రాజెక్టులో చేరిపోతే ఉద్యోగం ఉంటుంది. లేదంటే పోతుంది. ఇలా వారిని ఉద్యోగాల్లో ఉంచడానికి, ఉండటానికి అన్ని అవకాశాలు కల్పించిన తర్వాతనే లేఆఫ్స్ ప్రకటిస్తున్నారు కానీ.. వర్క్ లో ఉండగా.. మెయిల్స్ పంపడం లేదు.ప్రాజెక్టులు వస్తున్నప్పుడు ఐటీ కంపెనీలు.. బెంచ్ స్ట్రెంత్ నూ ఉంచుకుంటాయి. ఒకప్పుడు మ్యాన్ పవర్ అందుబాటు తక్కువగా ఉండేది. ఇప్పుడు ఓవర్ ఫ్లో అవుతోంది. పైగా ఆటోమేషన్ , ఏఐ సాంకేతికతలు రొటీన్ టాస్కుల అవసరాన్ని తగ్గిస్తున్నాయి. ముఖ్యంగా మాన్యువల్ టెస్టింగ్ వంటి రోల్స్‌లో అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఇతర సంస్థలు కూడా ఇదే దారిలో నడిచే అవకాశం ఉందని ఇండస్ట్రీ నిపుణులు చెబుతున్నారు. ఇన్ఫోసిస్, విప్రో వంటి ఇతర ఐటీ సంస్థలు లాభదాయకతను కాపాడుకోవడానికి , క్లయింట్ డిమాండ్‌లకు అనుగుణంగా ఉండటానికి ఇలాంటి లేఆఫ్స్‌ను అనుసరించవచ్చని అంచనా. సైబర్‌సెక్యూరిటీ, డిజిటల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతికతలలో స్కిల్ గ్యాప్ కారణంగా ఈ లేఆఫ్స్ జరుగుతున్నాయని నిపుణులు చెబుతున్నారు సీనియర్ ఉద్యోగులు, ముఖ్యంగా మిడిల్ మేనేజ్‌మెంట్‌లో ఉన్నవారు, కొత్త సాంకేతికతలకు అనుగుణంగా రీస్కిల్ చేసుకోవడంలో విఫలమవుతున్నారు. ఏఐ , ఆటోమేషన్ ఐటీ రంగాన్ని రీషేప్ చేస్తున్నాయి. ఇది రీస్కిల్లింగ్ , అప్‌స్కిల్లింగ్ అవసరాన్ని బలంగా చెబుతోంది. సంస్థలు హై-వాల్యూ సర్వీసెస్ , అధునాతన సాంకేతికతలపై దృష్టి సారిస్తున్నాయి. ఈ దిశగా ఉద్యోగులు దృష్టి పెట్టాల్సిందే.భారత ఐటీ రంగంలో అగ్రగామి సంస్థగా ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సంస్థ అచ్చం ఈ డైలాగ్ తరహాలోనే ఉద్యోగులను ఊచకోత కోస్తోంది. 2025లో 12,261 ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించింది, ఇది దాని మొత్తం 6,13,069 మంది ఉద్యోగులలో 2%ని సూచిస్తుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, నైపుణ్య అసమానతలు ఈ లేఆఫ్‌లకు ప్రధాన కారణాలుగా సంస్థ చెబుతోంది. ఈ నిర్ణయం మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లపై ఎక్కువ ప్రభావం చూపనుంది, ఇది ఐటీ రంగంలో ఉద్యోగ భద్రతపై ఆందోళనలను రేకెత్తిస్తోంది.టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్ ప్రకారం, 12,261 ఉద్యోగుల తొలగింపు నిర్ణయం అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు, ఏఐ ఆధారిత ఆపరేటింగ్ మోడల్‌లు, నైపుణ్య అసమానతల కారణంగా తీసుకోబడింది. కంపెనీ గతంలో ఉద్యోగుల శిక్షణ, రీస్కిల్లింగ్‌పై గణనీయమైన పెట్టుబడులు పెట్టినప్పటికీ, ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈ చర్య అనివార్యమైందని పేర్కొన్నారు. ఈ లేఆఫ్‌లు ప్రధానంగా మిడిల్, సీనియర్ స్థాయి మేనేజర్‌లను లక్ష్యంగా చేసుకున్నాయి. వీరికి ఇప్పటికే ఈ-మెయిల్ ద్వారా సమాచారం అందించబడింది. ఈ నిర్ణయం టీసీఎస్ యొక్క భవిష్యత్-సిద్ధమైన వ్యూహంలో భాగంగా, ఏఐ, కొత్త టెక్నాలజీలలో పెట్టుబడులను పెంచడానికి తీసుకున్న చర్యగా టీసీఎస్ పేర్కొంటోంది.కఠినమైన బెంచ్ పాలసీ ఈ లేఆఫ్‌లలో కీలక పాత్ర పోషించింది. కంపెనీ నిబంధనల ప్రకారం, ఉద్యోగులు ఏడాదిలో కనీసం 225 రోజులు ప్రాజెక్టులలో చురుకుగా పనిచేయాలి, బెంచ్‌పై (ప్రాజెక్టు లేని స్థితిలో) గరిష్టంగా 35 రోజులు మాత్రమే ఉండాలి. ఈ పాలసీని అమలు చేయడంలో విఫలమైన ఉద్యోగులను లేఆఫ్ పేరుతో తొలగిస్తోంది. ఈ విధానం ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడిని కలిగిస్తోంది. కొంతమంది ఈ విషయంలో కోర్టును ఆశ్రయించారు. ఈ ఒత్తిడి, అనిశ్చితి ఉద్యోగుల మానసిక ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతోంది.రంగంలో కొత్త నియామకాలు 2025లో 72% తగ్గాయి. ఇది ఉద్యోగ ఆకాంక్షులకు, ప్రస్తుత ఉద్యోగులకు సవాల్‌గా మారింది. టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి అగ్ర కంపెనీలు కొత్త రిక్రూట్‌మెంట్‌ను దాదాపు నిలిపివేసి, ఉన్న ఉద్యోగులను తగ్గించడంపై దృష్టి సారించాయి. ఈ పరిస్థితి ఐటీ నిపుణులలో ఆందోళనను పెంచుతోంది, ఎందుకంటే కొత్త అవకాశాలు లేకపోవడంతో పాటు ఉన్న ఉద్యోగాలు కూడా ఊడిపోతున్నాయి. ఈ తగ్గుదల కారణంగా, ఐటీ రంగం ఒకప్పుడు రంగుల ప్రపంచంగా భావించబడిన ఆకర్షణను కోల్పోతోంది.ఆధారిత ఆటోమేషన్, అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితులు టీసీఎస్ లేఆఫ్‌లకు ప్రధాన కారణంగా సీఈవో వెల్లడించారు. ఏఐ ఆపరేటింగ్ మోడల్స్ సంప్రదాయ ఐటీ రోల్స్‌ను తగ్గిస్తున్నాయి. క్లయింట్ డిమాండ్‌లో సంకోచం కంపెనీలను ఖర్చు తగ్గింపు చర్యలకు ఒత్తిడి చేస్తోంది. టీసీఎస్ ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి ఏఐ, క్లౌడ్, సైబర్ సెక్యూరిటీలో పెట్టుబడులను పెంచుతోంది, కానీ ఆశించిన ఫలితాలు రావడం లేదని సీఈవో వెల్లడించారు. మరో వైపు సాఫ్ట్ వేర్ ఇండస్ట్రీలో జరుగుతున్న పరిణామాల ప్రభావం కీలక రంగాలపై పడటం ఖాయంగా కనిపిస్తోంది. దక్షిణాదిలో యువత ఎక్కువగా అధిక ఆదాయం ఉన్నవారు సాఫ్ట్ వేర్ ఉద్యోగులే అవుతున్నారు. వారు పెట్టే ఖర్చులు, పెట్టుబడుల కారణంగానే చాలా రంగాల్లో దూకుడు కనిపిస్తోంది. ఇప్పుడు మెల్లగా సాఫ్ట్ వేర్ రంగంలో మార్పులు వస్తున్నాయి. ఈ క్రమంలో లే ఆఫ్స్ సీజన్ వచ్చేసింది. సాధారణంగా మాంద్యం వల్ల లే ఆఫ్స్ ప్రకటిస్తారు..కానీ ఇప్పుడు ఏఐ, ఆటోమేషన్ వల్ల తొలగింపులు జరుగుతున్నాయి.మాస్ లే ఆఫ్స్ కారణంగా ఉద్యోగుల్లో ఓ రకమైన భయం నెలకొంది. ఉద్యోగ భద్రత గండంగా మారడంతో దీర్ఘకాలిక పెట్టుబడులపై వారు వెనుకడుగు వేసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఇళ్ల కొనుగోలు వంటి వాటిపై ఆలోచిస్తారు. ఇప్పటికే ఐటీ కారిడార్ ఉన్న హైదరాబాద్ వెస్ట్ లో రియల్ ఎస్టేట్ పరిస్థితి మెరుగుపడలేదు. మార్కెట్ కు మించి లగ్జరీ ప్రాజెక్టులు నిర్మించేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. ఇప్పుడు ఇంకా డిమాండ్ తగ్గనుం ది. సాఫ్ట్ వేర్ పరిశ్రమలో ఎంత పెద్దస్థాయిలో ఉన్నా.. సరే కాస్త ఆలోచి ద్దామనిఅనుకునేవారి సంఖ్య పెరుగుతుంది.ఇతర రంగాల వారిపై ఈ లేఆఫ్‌ల ప్రభావం ఎంత ఉంటుందన్నదానిపై అంచనాలు లేవు. అయితే రియల్ ఎస్టేట్ మందగిస్తే ఇతర రంగాల్లోనూ వ్యాపారాలు మందగిస్తా యి. ఇప్పుడు ఆర్థిక వ్యవస్థఅంతా ఒకదానితోఒకటి ముడిపడి ఉంటుంది. ఎక్కడ బలహీనమైనా పరిస్థితి తారుమారవుతుంది.

# పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను వీక్షించిన బిఆర్ఎస్ నేతలు






**కుత్బుల్లాపూర్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :నగరంలోని బిఆర్ఎస్ భవన్ వేదికగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చేసిన కృషిని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గండి మైసమ్మలోని బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్ రెడ్డి, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జీ రాగిడి లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీధర్ హాజరై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను వీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో అడుగడుగునా నిర్లక్ష్యానికి గురై పాలకుల అసమర్ధ పాలనతో, తెలంగాణపై ఉన్న వివక్షతతో ఎటువంటి అభివృద్ధికి నోచుకోక బీడుబారిన తెలంగాణ ప్రాంతాన్ని మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ సస్యశ్యామలం చేసారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల కాలంలో బృహత్తర ప్రణాళికలతో కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో రైతన్న కళ్ళల్లో ఆనందం నింపి, నాడు దండగగా ఉన్న వ్యవసాయ రంగాన్ని పండుగగా మార్చిన గొప్ప నేత కెసిఆర్ అని అన్నారు. కాళేశ్వరం వంటి భారీ ప్రాజెక్టుతో తెలంగాణను సస్యశ్యామలం చేసి దేశంలోనే అత్యధిక దిగుబడి నిచ్చే రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దిన కెసిఆర్ పై అవినీతి మరక అంటించేందుకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కుటిలయత్నాలు చేస్తుందని, దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర ప్రగతిని కుంటుపరచిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం ఆవశ్యకత, ఇంత భారీ ప్రాజెక్టు ద్వారా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రంగానికి కలిగిన లబ్ధిని వివరించారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో చేస్తున్న అసంబద్ధ ఆరోపణలను నాయకులు, కార్యకర్తల ప్రజలకు వివరించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లాకు చెందిన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కాలనీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలి

## - క్రాంతి నగర్ నూతన కార్యవర్గాన్ని అభినందించిన కొలను హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి క్రాంతి నగర్ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీని మంగళవారం కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జీ కొలను హన్మంత్ రెడ్డి అభినందించారు. బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన అసోసియేషన్ కార్యవర్గం ఆయనను కలిసి తమ కాలనీ సమస్యలను వివరించారు. అలాగే నూతన కార్యవర్గాన్ని ఆయన శాలువాలు కప్పి అభినందించారు. కాలనీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని వారిని ఆయన కోరారు. కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కలిసికట్టుగా కృషి చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు గంజి కోటేశ్వరరావు, రాఘువేందర్ రెడ్డి, రాజ్యసుర, కృష్ణ చైతన్య, శ్రీధర్, వంశీ, హరిబాబు, బుగ్గారెడ్డి, నరసింహ, కవిటి కోఆర్డినేటర్ శ్రావన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన ఇద్దరికీ జైలు శిక్ష



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులకు మంగళవారం 7 ఎంఎం కోర్టు శిక్షలు విధించింది. మేడ్చల్ అత్తిలి మున్సిఫ్ మెజిస్ట్రేట్ ఈ మేరకు తీర్పు ఇచ్చినట్లు జీడిమెట్ల ఇన్ స్పెక్టర్ బి. శ్రీనివాస్ తెలిపారు. కుత్బుల్లాపూర్ జయరాం నగర్ కు చెందిన జి. రాజేష్ కుమార్ కు రెండు రోజుల జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. అదే విధంగా బోయిన్ పల్లికి చెందిన ఎం వెంకట్ రెడ్డికి మూడు రోజుల జైలు శిక్షతో పాటు జరిమానా కూడా విధించినట్లు జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ వివరించారు. ఇద్దరు నిందితులను ఈ మేరకు చర్లపల్లి జైలుకు తరలించినట్లు ట్రాఫిక్ పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఏ వ్యక్తులైనా మద్యం సేవించి వాహనాలు నడిపించినట్లయితే జైలు శిక్ష ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇన్ స్పెక్టర్ స్పష్టం చేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా





**మేడ్చల్ కలెక్టరేట్,ఆగస్టు 5: తెలంగాణ దిశ** :శామీర్‌పేట మండలంలోని సింగరాయిపల్లిలోని తూముకుంట ప్రాథమిక పాఠశాలను, అంగన్ వాడీ కేంద్రాన్ని మంగళ వారం జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆహార పదార్థాలను సమయానికి పెడుతున్నారా, రుచికంగా ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు ఎంత మంది విద్యార్థులు రోజు వారిగా హాజరు అవుతున్నారు. మెను ప్రకారం ఆహార పదార్థాలు అందిస్తున్నారా, వంట గదులు నిరంతరం శుభ్రంగా ఉంచాలని తెలిపారు. తరగతి గదలను కలియ తిరిగి పరిశీలించారు. విద్యార్థులు శ్రద్ధగా చదువుకోవాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆమె తెలిపారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించారు. పిల్లలకు ప్రభుత్వం కల్పిస్తున్న పౌష్టిక ఆహారాన్ని, గుడ్లు అందించాలని, పరిసర ప్రాంతాలలో ఎప్పటి కప్పుడు పారిశుద్ధ్యం కార్యక్రమాలు చేపట్టాలని ఆమె సూచించారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : మాదిరెడ్డి వెంకటరెడ్డి



**నాగారం, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకటరెడ్డి సూచించారు మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డు ఈస్ట్ గాంధీ నగర్ లో మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మంచి వాతావరణాన్ని ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు మొక్కలను పెంచాలని సూచించారు. నాటిన ప్రతి మొక్కను కాపాడుకున్నప్పుడే వాటికి సార్థకత చేకూరుతుందన్నారు.

# బీసీ ఉద్యమానికి సంపూర్ణ మద్దతు

## మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజారెడ్డి





**కుషాయిగూడ, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి మహిళా కాంగ్రెస్ చర్లపల్లి డివిజన్ అధ్యక్షురాలు నరెడ్ల నీరజారెడ్డి తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఏఐసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ తో కలిసి పార్టీ స్థితిగతుల గురించి చర్చించినట్లు ఆమె తెలిపారు. ఒక రెడ్డి బిడ్డగా బీసీ రిజర్వేషన్లకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఆమె ప్రకటించారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం మహిళా అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తుందని అన్నారు. ఇందులో భాగంగా మహిళలకు ఆర్టీసీలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల పరిధిలో మహిళలు ఎక్కడ నుంచి ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణం చేసే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. దీంతో పాటు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అదే విధంగా ఆర్టీసీలో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసిందన్నారు. దీంతో పాటు మహిళలకు పెట్రోల్ బంకులు మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో ఆర్టీసీని నిర్వీర్యం చేసి ప్రైవేట్ పరం చేసే క్రమంలో ప్రజా ప్రభుత్వం ఆర్టీసీని లాభాల బాటలోకి తీసుకువచ్చిందన్నారు. కొత్త బస్సులను కొనుగోలు చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజా ప్రభుత్వం మహిళా సాధికారత కోసం ఎంతో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఆమె సూచించారు.

# నాచారంలో రూ. 80 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**నాచారం, ఆగస్టు 05, (తెలంగాణ దిశ)** :నాచారంలో రూ 80 లక్షల అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. భవానినగర్ లో రూ. 41 లక్షలతో యూజీడి, స్నేహపురి కాలనీలో రూ.5 లక్షల వ్యయంతో యూజీడి, విఎస్ టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద రూ. 4 లక్షల వ్యయంతో యూజీడి, ఎర్రకుంటలోని హిందూ స్మశాన వాటికలో రూ. 30 లక్షల వ్యయంతో స్నానాల గదులు అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్‌పాల్గొన్నారు. జలమండలి డీజీఎం సతీష్, ఎఈ వినీత్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు వ్యవహరించిన

# జిహెచ్ఎంసి అధికారులు





### నోటీసులు ఇచ్చి 30 రోజులు దాటిన షట్టర్లను

## స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం

### పది సంవత్సరాల పోరాటం... ఒక్క షట్టర్ కు తాళం

### 24 గంటలు సమయం ఇచ్చాం - లావణ్య

**ఏఎస్ రావునగర్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :** కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ జై జవాన్ కాలనీలోని కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ లోని పది షటర్లను స్వాధీనం చేసుకోవడంలో జిహెచ్ఎంసి అధికారులు కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు వ్యవహరించారు. మంగళవారం జిహెచ్ఎంసి ఎస్టేట్ విభాగం అధికారి లావణ్య, కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, అసిస్టెంట్ ఇంజనీర్ కీర్తి షటర్లు స్వాధీనం చేసుకునేందుకు సంఘటన స్థలానికి వెళ్లారు. షట్టర్లను ఖాళీ చేయాలని కమర్షియల్ కాంప్లెక్స్ లోని పది షట్టర్ల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చిన విషయం విధితమే. నోటీసులు జారీ చేసి 30




రోజులు గడుస్తున్న షట్టర్లను స్వాధీనం చేసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2010 జూన్ 7వ తేదీన అప్పటి స్థానిక శాసనసభ్యులు, స్వర్గీయ బండారి రాజిరెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం రూ. పది లక్షలు కేటాయించా రు. పది షటర్ల వాణిజ్య భవన నిర్మాణానికి రూ. పది లక్షలు సరిపోక పోవడంతో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు రివైజ్డ్ ఎస్టిమేషన్ తో నిర్మాణాన్ని పూర్తి చేద్దామనుకునే దశలో కాలనీ అసోసియేషన్ జోక్యం చేసుకొని నిర్మాణాన్ని పూర్తి చేసింది. రెండు సంవత్సరాల తర్వాత 2013 జూలై 21వ తేదీన షాపింగ్ కాంప్లెక్స్ ను ప్రారంభించారు. సుమారు 12 సంవత్సరాలుగా షాపింగ్ కాంప్లెక్స్ కాలనీ అసోసియేషన్ ఆధీనంలో కొనసాగుతుంది.

**దశాబ్ద కాలం పోరాటం....**

ప్రభుత్వ స్థలంతో ప్రభుత్వ నిధులతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ ను జిహెచ్ఎంసి స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ దశాబ్ద కాలంగా పోరాడుతున్నారు.

కాలనీ సంక్షేమ నాయకులకు స్థానిక రాజకీయ నాయకులు తోడు కావడంతో జిహెచ్ఎంసి షట్టర్లను ఇప్పటివరకు స్వాధీనం చేసుకోలేకపోయారు. షట్టర్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు ఇప్పటి వరకు అద్దె రూపంలో వసూలు చేసిన సుమారు కోటి రూపాయల నిధులను జిహెచ్ఎంసి రికవరీ చేసుకోవాలని కోరుతూ రాష్ట్ర, జిల్లా స్థాయిలలో




గగన్ కుమార్ అనేక ఫిర్యాదులు చేసారు. సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం సేకరించారు. జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ విషయంలో మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ అభిప్రాయాన్ని సైతం తీసుకున్నారు. షట్టర్లు ప్రభుత్వానికే చెందుతాయని స్టాండింగ్ కౌన్సిల్ సైతం స్పష్టం చేసింది. అయినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు షట్టర్లకు ఆస్తి పన్ను విధించారు. దీనిని సైతం ప్రశ్నించడం తో ఆస్తి పన్నును జిహెచ్ఎంసి అధికారులు రద్దు చేశారు. గత పది సంవత్సరాల పోరాట ఫలితంగా 30 రోజుల క్రితం షట్టర్లను ఖాళీ చేయాలని జిహెచ్ఎంసి అధికారులు నోటీసులు జారీ చేశారు.

**నోటీసులిచ్చి 30 రోజులు దాటిన షట్టర్లను స్వాధీనం చేసుకోవడంలో నిర్లక్ష్యం**

షాపుల నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి 30 రోజులు దాటినా షాపులను స్వాధీనం చేసుకోవడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని స్పష్టమవుతుంది. కొండను తవ్వి ఎలుకను పట్టినట్లు 30 రోజుల తర్వాత ఒకే ఒక్క షట్టర్ కు తాళం వేయ గలిగారు. ఇదిలా ఉండగా కాలనీలోగత 15 సంవత్సరాలుగా ఒకే ఒక్క వ్యక్తి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులుగా కొనసాగుతూ అద్దెల రూపంలో వచ్చిన డబ్బులను ఇష్టారాజ్యంగా ఖర్చు చేశారని అదే కాలనీకి చెందిన పలువురు ఆరోపిస్తున్నారు. కాలనీ అసోసియేషన్ రెండు వర్గాలుగా విడిపోయింది. త్వరలో కాలనీ అసోసియేషన్ కు ఎన్నికలు జరగాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న అధ్యక్షుడు పక్కకు తప్పుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ 12 సంవత్సరాల లెక్కలు స్పష్టం చేయాలని కాలనీ వాసులు నిలదీస్తున్నట్లు సమాచారం.

## కోటి రూపాయలను రికవరీ చేయాలి

**- తాడూరు గగన్ కుమార్**



గత 12 సంవత్సరాలుగా ఒక్కో షట్టర్ వద్ద రూ. 5 వేల నుంచి 6 వేల వరకు అద్దె వసూలు చేస్తున్నారని, దీనికి తోడు పది షటర్ల వద్ద నుంచి రూ. 50 వేల అడ్వాన్స్ రూపంలో, రూ. ఐదు లక్షలు అసోసియేషన్ వద్ద ఉన్నాయని తెలిపారు. ఇవన్నీ కలిసి సుమారు కోటి రూపాయల వరకు కాలనీ అసోసియేషన్ నుంచి జిహెచ్ఎంసి రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ ఆస్తిని నిబంధనలకు విరుద్ధంగా కబ్జాలో పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## కన్నుల పండువగా అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం





**కుషాయిగూడ, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని సర్వోమాక్స్ ఇండియా ప్రవేట్ లిమిటెడ్ కంపెనీలో మంగళవారం కలియుగ ప్రత్యక్ష దైవం అలివేలు మంగ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. గరికపాటి శ్రీనివాసరావు (బాలాజీ శ్రీను) ఆధ్వర్యంలో జరిగిన ఈ కళ్యాణానికి తెలంగాణ తెలుగు దేశం పార్టీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ కందికంటి అశోక్ కుమార్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పారిశ్రామిక వేత్తలు వాసిరెడ్డి శివప్రసాద్, సీహెచ్. నాగభూషణం (ఎన్ పి. బోస్), మచ్చ అశోక్ గౌడ్, ఉప్పలపాటి మధు, ఎస్ ఆర్. శ్రీను, హిందూస్తాన్ శ్రీనివాస్, వట్టికొండ మోహనరావు, బాబాయ్, విష్ణు, గరికపాటి వెంకటేష్, స్థానిక తెలుగు దేశం పార్టీ నేతలు మాజీ కౌన్సిలర్ గడ్డమీది రాములు యాదవ్, నీరు కొండ సతీష్ బాబు, కొండా జంగారెడ్డి, ఉమాశంకర్ గౌడ్, కొండా సుజాత జంగారెడ్డి, టిక్కా ప్రకాష్ టీయన్ యస్ ఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎం. శివానంద్, గోబేరు రమేష్, నాగరాజు, చంటి, కోటేశ్వరరావు, కిషోర్, శ్రీనివాస్, శివాజి, నాగమల్లి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకర్ ఢీకొని బీటెక్ విద్యార్థి మృతి






**కుత్బుల్లాపూర్, ఆగస్టు 05, (తెలంగాణ దిశ) :**వేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంతో అదుపుతప్పి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో బీటెక్ విద్యార్థి దుర్మరణం పాలయ్యాడు. బాచుపల్లి పోలీసుల కథనం ప్రకారం మూసాపేట్ ఆంజనేయ నగర్ కు చెందిన దేవర గుట్ట నిఖిల్ బాచుపల్లి లోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. మంగళవారం మధ్యాహ్నం కళాశాల నుండి తిరిగి మూసాపేట్ కి వెళ్లడానికి బాచుపల్లి నుండి ప్రగతి నగర్ కమాన్ నుండి ప్రగతి నగర్ వైపు వెళ్తున్నాడు. మధ్యలో ఎలీప్ చౌరస్తా వద్ద వేగంగా దూసుకు వచ్చిన వాటర్ ట్యాంకర్ అదుపుతప్పి నిఖిల్ నడిపిస్తున్న మోటార్ సైకిల్ ను ఢీ కొట్టింది. దీంతో నిఖిల్ కు తల, ఛాతి, కడుపు తదితర భాగాలలో బలమైన గాయాలయ్యాయి. ఈ కారణంగా తీవ్ర రక్తస్రావం జరిగింది. తీవ్రమైన గాయాలతో నిఖిల్ అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన జరగగానే వాటర్ ట్యాంకర్ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి పారిపోయాడు. ప్రమాదం జరగగానే దిలీప్ చౌరస్తాలో ఎక్కడికక్కడ ట్రాఫిక్ స్తంభించిపోయింది. బాచుపల్లి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వాటర్ ట్యాంకర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా ట్యాంకర్ వాహనాన్ని నడిపిన కారణంగా అదుపుతప్పి విద్యార్థి మృతికి డ్రైవర్ కారకుడు అయ్యాడని పోలీసులు భావిస్తున్నారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఈ మరణాలను ఆపేదెలా?

కళాశాలల్లో, కోచింగ్ సెంటర్లలో మార్కుల కోసం, ర్యాంకుల కోసం జరిగే తీవ్రమైన పోటీలో ఎంతో మంది యువత తమ చిరునవ్వులు పోగొట్టుకుంటున్నారు. వారి మనసులలో పేరుకుపోయిన ఒత్తిడి, బయటకు చెప్పుకోలేని బాధ, చివరికి ప్రాణాలు తీసుకోవడానికి దారితీస్తోంది. ఈ భయంకరమైన పరిస్థితిని గుర్తించిన సుప్రీంకోర్టు 25 జులై 2025న కీలకమైన తీర్పు ఇచ్చింది. "నేర్చుకోవడంలో ఆనందం పోయి, ర్యాంకులు, ఫలితాలు, నిరంతర పోటీ ఆందోళనగా మారిపోయింది" అని న్యాయమూర్తులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై మద్దతు ఇవ్వడానికి, ఆత్మహత్యలను నివారించడానికి దేశంలో సమగ్రమైన, అమలు చేయదగిన చట్టపరమైన నియంత్రణలు లేవని కోర్టు లోతుగా విశ్లేషించింది. విద్యార్థుల ఆత్మహత్యలను ఆపడానికి 15 ముఖ్యమైన సూత్రాలతో కూడిన ఒక ప్రణాళికను ప్రకటించింది. విద్య అంటే కేవలం చదువు మాత్రమే కాదు, పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమని ఈ తీర్పు తేటతెల్లం చేసింది. గణాంకాలు చెప్పే కఠిన వాస్తవం: జాతీయ నేర గణాంక సంస్థ 2022 నాటి "యాక్సిడెంటల్ డెత్స్ అండ్ సూసైడ్స్ ఇన్ ఇండియా" నివేదిక మన దేశంలో ఆత్మహత్య చేసుకున్న వారిలో 7.6 శాతం మంది విద్యార్థులే అని పేర్కొంది. 2022లో సుమారు 13,044 మంది విద్యార్థులు ప్రాణాలు తీసుకున్నారు. వీరిలో 2,248 మంది కేవలం పరీక్షలలో ఫెయిల్ అవడం వల్లే చనిపోయారని స్పష్టం చేసింది. 2001లో 5,425 మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకోగా 2022 నాటికి ఈ సంఖ్య 13,044కి చేరింది. నియంత్రణ లేని కోచింగ్ పరిశ్రమ యువత జీవితాలను ఎలా ప్రమాదంలో పడేస్తుందో విశ్లేషిస్తుంది. సుప్రీంకోర్టు జోక్యం ఎందుకు?: ఈ తీర్పునకు తక్షణ కారణం, తన కుమార్తెకు జరిగిన అన్యాయంపై సుక్దేవ్ సాహా చేసిన పోరాటం. విశాఖపట్నంలోని ఒక కోచింగ్ సెంటర్లో నీట్ కోసం చదువుతున్న అతని పదిహేడేళ్ల కుమార్తె 2023 జులై 14న హాస్టల్ పైకప్పు నుండి పడిపోయి అనుమానాస్పదంగా మరణించింది. ఈ సంఘటనపై పోలీసులు సరిగా విచారించడం లేదని, కోచింగ్ సెంటర్ యాజమాన్యం నిజాలను దాచిపెడుతోందని ఆరోపిస్తూ సాహా హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ న్యాయం జరగకపోవడంతో చివరికి సుప్రీంకోర్టుకు వెళ్లారు. ఈ కేసును విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం%ౌ%ఆ ఒక్క సంఘటనను కేవలం వ్యక్తిగత విషాదంగా చూడకుండా అది దేశవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న మానసిక సంక్షోభానికి, వ్యవస్థాగత లోపానికి నిదర్శనంగా విశ్లేషించింది. పోలీసు దర్యాప్తులో "లోతైన లోపాలు" ఉన్నాయని, "కీలక ఆధారాలను దాచిపెట్టే అవకాశం" ఉందని గమనించి సిబిఐ విచారణకు ఆదేశించడం ద్వారా వ్యవస్థల మధ్య జవాబుదారీతనం లేకపోవడంపైనా కోర్టు పరోక్షంగా దృష్టి సారించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21, జీవించే హక్కు పరిధిలో మానసిక ఆరోగ్యం ఒక అంతర్భాగమని కోర్టు స్పష్టం చేసింది. ఈ హక్కును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని, అందుకే ఈ ఆదేశాలను జారీ చేయాల్సి వచ్చిందని పేర్కొంది.

సంస్థలే జవాబుదారీ వహించాలి: విద్యార్థుల సమస్యలను విద్యా సంస్థలు పట్టించుకోకపోయినా, ఆ నిర్లక్ష్యం ఆత్మహత్యకు దారితీస్తే, ఆ సంస్థలే బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు గట్టిగా హెచ్చరించింది. ఈ తీర్పు విద్యార్థుల మానసిక ఆరోగ్యం, శ్రేయస్సును కాపాడటానికి ఒక బహుళ-రంగ విధాన ఆవశ్యకతను ప్రతిబింబిస్తుంది. అన్ని విద్యాసంస్థలు, కోచింగ్ సెంటర్లు ఒకే రకమైన మానసిక ఆరోగ్య విధానాన్ని పాటించాలి.

దేశవ్యాప్తంగా మానసిక ఆరోగ్యానికి ఒక ప్రామాణిక విధానాన్ని ఏర్పాటు చేయాలి. వంద మందికి పైగా విద్యార్థులున్న ప్రతి విద్యా సంస్థలో కనీసం ఒక అర్హత కలిగిన కౌన్సెలర్, సైకాలజిస్ట్‌ను తప్పనిసరిగా నియమించాలి. చిన్న సంస్థలు తగినంత మంది కౌన్సెలర్‌లు ఉండేలా చూసుకోవాలి. పరీక్షా సమయాల్లో విద్యార్థి బృందాలకు మెంటార్‌లను కేటాయించాలి. మానసిక ఆరోగ్య సేవలు, స్థానిక ఆసుపత్రులు, ఆత్మహత్య నివారణ హెల్ప్‌లైన్‌లకు తక్షణ రెఫరల్ కోసం అన్ని విద్యా సంస్థలు ప్రోటోకాల్‌లను ఏర్పాటు చేయాలి. ఇది అత్యవసర పరిస్థితుల్లో త్వరగా చర్యలు తీసుకోవడానికి సహాయపడుతుంది. టెలీ-మానస్, ఆత్మహత్యల నివారణ హెల్ప్‌లైన్ నంబర్‌లను హాస్టళ్లు, తరగతి గదులు, సాధారణ ప్రాంతాలు, వెబ్‌సైట్‌లలో పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రదర్శించాలి. బోధన, బోధనేతర సిబ్బంది అందరూ కనీసం సంవత్సరానికి రెండుసార్లు ధృవీకరించబడిన మానసిక ఆరోగ్య నిపుణులచే శిక్షణ పొందాలి. ఈ శిక్షణలో మానసిక ప్రథమ చికిత్స, ఆత్మహత్య సంకేతాలను గుర్తించడం, స్వీయ-హానిని ఎదుర్కోవడం, రెఫరల్ విధానాలు ఉండాలి. ఉపాధ్యాయులు, వార్డెన్లు మొదలైనవారు విద్యార్థులలో మానసిక క్షోభను గుర్తించి, సరిగ్గా స్పందించడానికి ఇది కీలకం. తల్లిదండ్రులు, సంరక్షకులను నిరంతరం అవగాహనా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించాలి. విద్యార్థులపై అనవసరమైన విద్యా ఒత్తిడిని తగ్గించి ఇంట్లో సహాయక వాతావరణాన్ని ప్రోత్సహించడం ఈ సెషన్ల లక్ష్యం. లైంగిక వేధింపులు, ర్యాగింగ్, కులం, వర్గం, లింగం, లైంగిక ధోరణి, వైకల్యం, మతం లేదా జాతి ఆధారిత బెదిరింపులకు సంబంధించిన సంఘటనలను నివేదించడానికి, పరిష్కరించడానికి, నివారించడానికి పటిష్టమైన, గోప్యమైన అందుబాటులో ఉండే సమగ్ర ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలను ఏర్పాటు చేయాలి. ఫిర్యాదుదారులు లేదా విజిల్ బ్లోయర్‌లపై ప్రతీకార చర్యలకు "జీరో-టాలరెన్స్ విధానం" ఉండాలి. ఇటువంటి కేసులలో మానసిక ఆరోగ్య నిపుణులకు తక్షణ రెఫరల్ తప్పనిసరి. ఫిర్యాదులపై సకాలంలో లేదా తగిన చర్యలు తీసుకోవడంలో విఫలమైతే ప్రత్యేకించి అటువంటి నిర్లక్ష్యం విద్యార్థి ఆత్మహత్యకు లేదా స్వీయ-హానికి దారితీస్తే, అది "సంస్థాగత దోషం'గా పరిగణించబడుతుంది. ఇది నిర్వాహకులను నియంత్రణ మ చట్టపరమైన పరిణామాలకు బాధ్యులను చేస్తుంది. అన్ని హాస్టళ్లు ట్యాంపర్-ప్రూఫ్ సీలింగ్ ఫ్యాన్‌లు, భద్రతా పరికరాలను అమర్చాలి. అలాగే ఆత్మహత్యా యత్నాలను నిరోధించడానికి పైకప్పులు, బాల్కనీలు ఇతర ప్రమాదకర ప్రాంతాలకు ప్రవేశాన్ని నియంత్రించాలి. బహిరంగంగా అవమానించడం, విద్యార్థిసామర్థ్యానికి అనుగుణంగా లేని విద్యా లక్ష్యాలను విధించడం వంటివి కోచింగ్ సెంటర్లు, విద్యా సంస్థలు చేయకూడదు. ఇది ఒత్తిడిని తగ్గించి, విద్యార్థులపై అనవసరమైన భారాన్ని తొలగించడానికి సహాయ పడుతుంది. విద్యా సంస్థలలో మానసిక ఆరోగ్యం శ్రేయస్సు పద్ధతులపై వార్షిక బాహ్య నిపుణులతో నిర్వహించాలి. ఆత్మహత్యా యత్నాన్ని జిల్లా అధికారులకు అధికారికంగా నివేదించాలి. సంస్థలు అంతర్గత విచారణలు నిర్వహించి, నివారణ చర్యలను నమోదు చేయాలి, ఇది పారదర్శక తను పెంచుతుంది. బాధ్యతను నిర్ధారిస్తుంది. విద్యార్థుల ఆత్మహత్య లు, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన డేటాను సేకరించడానికి, విశ్లేషించడానికి ఒక జాతీయ డేటా బేస్‌ను ఏర్పాటు చేయాలని పరోక్షంగా ఈ తీర్పు సూచిస్తుంది.

# చనిపోయి 11 నిమిషాల తర్వాత బతికిన బామ్మ.. స్వర్గం గురించి షాకింగ్ విషయాలు వెల్లడి..!!



మనిషి చనిపోయిన తర్వాత స్వర్గం లేదా నరకానికి వెళతారని హిందువులు నమ్ముతుంటారు. భారతీయ సినిమాల్లో మరణం తర్వాత ఆత్మకు ఏమౌతుందనే నేపథ్యంలో వందల సంఖ్యలో సినిమాలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇలాంటివి వాస్తవంగా ఉంటాయా అనే దానికి ఇప్పటికే చాలా సార్లు నిదర్శనం కనిపించింది. ఇలాంటి ఆశ్చర్యకరమైన సంఘటన గురించి కాన్సాస్ కు చెందిన 68 ఏళ్ల షార్లెట్ హెూమ్స్ అనే మహిళకు నిజంగా జరిగింది. అవును 2019లో అధిక రక్తపోటుకి సంబంధించిన పరీక్షల సమయంలో మరణానికి సమీపంలో ఉన్న అనుభవాన్ని ఎదుర్కొంది. ఆమె పరిస్థితి కొన్ని సెకన్ల వ్యవధిలో మరింత దిగజారింది. ఈ క్రమంలో ఆమె వైద్యపరంగా మరణించినట్లు ప్రకటించబడ్డారు. అయితే ఇది జరిగిన 11 నిమిషాల తర్వాత ఆమె తిరిగి బతికారు. ఈ కొన్ని నిమిషాల సమయంలో ఆమెకు కలిగిన ఆశ్చర్యకరమైన అనుభూతిని పంచుకున్నారు.

ముందుగా ఆమె తన శరీరం పైన తేలియాడుతున్నట్లు భావనను పొందింది. అక్కడ ఉన్న వైద్యుల బృందం ఆమెను తిరిగి బ్రతికించడానికి ప్రయత్నాలు చేస్తున్నప్పుడు చూస్తుంది. వారు ఛాతీ కుదింపులు చేయడాన్ని తాను చూడగలిగానని, గదిలో గందరగోళం, శబ్దం గురించి ఆమె వివరించింది. ఈ కొద్ది నిమిషాల్లో ఆమె ప్రయాణం స్వర్గంలోని అందమైన దృశ్యానికి తీసుకెళ్లిందని వెల్లడించారు. ఈ క్రమంలో ప్రకాశవంతమైన రంగులు, దట్టమైన పచ్చదనం, అందమైన పువ్వులతో అసాధారణమైన అందమైన పరిసరాలను చూసినట్లు ఆమె స్పష్టంగా వివరించింది. సృష్టి అంతా భగవంతుడికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా అంతా సంగీతం, ఆనందంతో నిండిపోయిందని వెల్లడించింది. తనకు ముందుగా తన మరణించిన కుటుంబ సభ్యులు కనిపించారని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆమె తన కుమారుడిని చూసినట్లు పేర్కొన్నారు. స్వర్గంలో ఆత్మలు పెరుగుతూనే ఉంటాయని దేవుడు తనకు చెప్పాడని ఆమె పేర్కొంది. దీంతో మరణం తర్వాత జీవితం ఉంటుందని ఆమె తన అనుభవాన్ని వెల్లడించారు. ఈ 11 నిమిషాల మరణ సమయంలో ఆమె నరకానికి సంబంధించిన భయంకరమైన విజువల్స్, శబ్దాలు, విపరీతమైన వాసనలు, దూరం నుంచి అరుపులు వంటి వాటిని కూడా చూసినట్లు పేర్కొంది. జీవితంలో మనిషి చేసే పనుల వల్ల పర్యవసానాలను గురించి హెచ్చరించటానికి దేవుడు వాటిని కూడా చూపించాడని ఆమె అన్నారు. దీని తర్వాత స్పృహలోకి వచ్చిన ఆమె రెండు వారాల్లో పూర్తిగా కోలుకున్నారు. షార్లెట్ హెూమ్స్ తన 72వ ఏటలో నవంబర్ 28, 2023న మరణించే వరకు ఈ విషయాలను అనేక మందితో పంచుకున్నారు.

# చైనాయే బడా దోస్త్.. భారత్‌కు అత్యధిక దిగుమతులు ఆ దేశం నుంచే

ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013-14 నుంచి 2017-18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020-21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021-22 నుంచి 2023-24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది. గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్-జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు. ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతులు అత్యధికంగా జరిగిన టాప్-10 దేశాల్లో అమెరికా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రిటన్, చైనా, సింగపూర్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, జర్మనీ, దక్షిణాఫ్రికా ఉన్నాయి. ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్‌కు




దిగుమతులు అత్యధికంగా చేసిన టాప్-10 దేశాల్లో చైనా, రష్యా, యూఏఈ, అమెరికా, ఇరాక్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్, సింగపూర్ ఉన్నాయి.

బంగారం దిగుమతులు ఈ సెప్టెంబర్‌లో 4.39 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నిరుడు ఇదే నెల 4.11 బిలియన్ డాలర్లు. ఏప్రిల్-సెప్టెంబర్ మొత్తంగా 6.9 శాతం ఎగబాకి 27 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. గత నెల చమురు దిగుమతులు 10.44 శాతం పడిపోయి 12.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్-సెప్టెంబర్‌లో 88.91 బిలియన్ డాలర్లు. సెప్టెంబర్‌లో దేశంలోకి వెండి దిగుమతులు 325.66 మిలియన్ డాలర్లు. కానీ ఏప్రిల్-సెప్టెంబర్‌లో చూసినట్టైతే 2.29 బిలియన్ డాలర్లకు పెరిగాయి.

# పోరాటం తీవ్రతరం చేస్తాం.. ఇజ్రాయెల్‌కు హెజ్ బొల్లా, ఇరాన్ వార్నింగ్


పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తీవ్రతరంగా మారాయి. హమాస్ అధినేత యాహ్యా సిన్వర్‌ను ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సెస్ హతమార్చడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఇక సిన్వర్ మృతితో హెజ్ బొల్లా కీలక వ్యాఖ్యలు చేసింది. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా తాము చేస్తున్న పోరాటం తీవ్రతరం అవుతుందని హెజ్‌బొల్లా గ్రూప్ ప్రకటించింది. ఇరాన్ కూడా ఇదే విధంగా స్పందించింది. తమ ఎదురుదాడులు బలోపేతం అవుతుందని ఐక్యరాజ్యసమితికి ఇరాన్ మిషన్ తెలిపింది. పాలస్తీనా విముక్తి కోసం, యువత, చిన్నారులు అతడి బాటలో నడుస్తారని తెలిపింది. ఆక్రమణ, శత్రుత్వ ధోరణి ఉన్నంతకాలం ప్రతిఘటన కొనసాగుతుందని తెలిపింది. అమరులను స్ఫూర్తిగా తీసుకొని ముందుకువెళ్తామని పేర్కొంది. కాగా.. ఇప్పుడు ఇజ్రాయెల్ సైన్యం సిన్వర్ సోదరుడిని మట్టుబెట్టేందుకు రెడీ అవుతోంది. సిన్వర్ సోదరుడు మహమ్మద్, ఇతర హమాస్ మిలిటరీ కమాండర్ల జాడ కోసం గాలిస్తున్నామని ఐడీఎఫ్ వెల్లడించింది. ఇదిలా ఉంటే.. హమాస్ అధినేత మరణం తర్వాత ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక వ్యాఖ్యలు చేశారు. హమాస్ ఆయుధాలను వదిలి.. తమ బందీలను తిరిగి పంపిస్తే ఈ యుద్ధం రేపే ముగిస్తుందని పేర్కొన్నారు.



అదేవిధంగా తమ పౌరులను వదిలిన హమాస్ తీవ్రవాదులకు వారు బయటకు వచ్చి జీవించేలా అవకాశం కల్పిస్తామన్నారు. లేదంటే వేటాడి మరీ హతమరుస్తామని హెచ్చరించారు. "బందీల కుటుంబాలకు నేను చెప్పేది ఒక్కటే. యుద్ధంలో ఇది ముఖ్యమైన ఘట్టం. మీవారు మీ ఇంటికి చేరుకునేవరకు ఈ పోరాటం కొసాగుతుంది" అని వెల్లడించారు.

# కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు..

కొరియా ద్వీపకల్పంలో యుద్ధమేఘాలు అలుముకుంటున్నాయి. ఉత్తర కొరియా, దక్షిణ కొరియా మధ్య మరోసారి ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. దక్షిణ కొరియాపై పూర్తి స్థాయి యుద్ధానికి దిగేందుకు ఉత్తర కొరియా సిద్ధమవుతున్నదనే వార్తలు వస్తున్నాయి. గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణామాలు ఈ వార్తలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. దక్షిణ కొరియా సైతం ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు సిద్ధమవుతున్నదని తెలుస్తున్నది. ఇప్పటికే ఒకవైపు రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, మరోవైపు మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్-లెబనాన్,ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇప్పుడు కొరియాలోనూ యుద్ధం ముంచుకొచ్చే పరిస్థితులు కనిపిస్తుండటం ఆందోళనకరంగా మారింది. ముఖ్యంగా ఉత్తర కొరియాకు చైనా, రష్యాతో సంబంధాలు ఉండటం, దక్షిణ కొరియాకు అమెరికా మద్దతు ఉండటంతో ఇరు కొరియా దేశాల మధ్య యుద్ధం తలెత్తితే పర్యవసానాలు తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. ఉత్తర కొరియాను ఆ దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ యుద్ధానికి సిద్ధం చేస్తున్నట్టు కనిపిస్తున్నది. గత వారం రోజుల్లో 14 లక్షల మంది యువత తమ ఆర్మీలో చేరారని ఆ దేశం ప్రకటించింది. రెండు రోజుల్లోనే 10 లక్షల మంది స్వచ్ఛందంగానే సైన్యంలో చేరారని చెప్పింది. దీనికి సంబంధించిన చిత్రాలను ఆ దేశ మీడియా విడుదలకూడా చేసింది. మరోవైపు దక్షిణ కొరియాను శత్రుదేశంగా పేర్కొంటూ ఏకంగా రాజ్యాంగ సవరణ చేసింది. 'ఉత్తర కొరియా రాజ్యాంగ అవసరాలకు అనుగుణంగా, అనివార్యమైన, చట్టబద్ధమైన చర్య ఇది' అంటూ



కిమ్ ప్రభుత్వం తన చర్యలను సమర్థిం చుకుంది. దక్షిణ కొరియాను ప్రధాన శత్రువుగా ఈ ఏడాది జనవరిలో కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించగా, ఇందుకు అనుగుణంగా ఇప్పుడు రాజ్యాంగ సవరణ చేశారు. ఇరు దేశాలను కలిపే రోడ్డు, రైలు మార్గాలను సైతం ఉత్తర కొరియా పేల్చేస్తున్నది. అణ్వాయుధాల్లో కీలకమైన యురేనియం ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని సైతం గత నెల అధికారులకు కిమ్ ఆదేశాలు ఇచ్చారు. అణ్వాయుధ సంపత్తిని పెంచాలని ఆయన సూచించారు. ఇరు కొరియా దేశాల మధ్య ఏడు దశాబ్దాలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి.

# కారులో ఎక్కువగా ప్రయాణిస్తున్నారా.. క్యాన్సర్ ముప్పు పొంచి ఉందట జాగ్రత్త..!

తరచూ కారు ప్రయాణాలతో క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. ఈ రోజుల్లో చాలామంది కారు ప్రయాణాలే చేస్తున్నారు. ఎక్కువ మంది కార్లలో వెళ్లేందుకే ఇష్టపడుతున్నారు. విందులు, వినోదాలు, టూర్లకు వెళ్లాలంటే తప్పకుండా కార్లనే వినియోగిస్తున్నారు. అయితే, కార్లలో ఎక్కువసేపు జర్నీ చేయడం, అదీ కారు అద్దాలు వేసుకుని వెళ్లడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. కారు క్యాబిన్లు క్యాన్సర్ కారక విష వాయువులతో నిండి ఉంటాయని తాజాగా అధ్యయనాలు చెబుతున్నాయి. అమెరికాలో ఇటీవల నిర్వహించిన పీర్ రివ్యూడ్ రిసెర్చ్ సంచలన విషయాలను వెల్లడించింది. క్యాబిన్‌లోని గాలిలో అత్యంత ప్రమాదకరమైన రసాయనాలు ఉంటున్నట్లు తేల్చింది. ఈ వాయువులను పీల్చడంవల్ల కారులో ప్రయాణిస్తున్న వాళ్లు తీవ్రమైన అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉంది. కారు క్యాబిన్‌లో క్యాన్సర్‌కు కారణమయ్యే కెమికల్స్ ఉత్పత్తి అవుతున్నాయని వివరించింది. అమెరికాలోని సుమారు 30 రాష్ట్రాల్లో నిర్వహించిన పరిశోధనలో ఈ విషయం వెల్లడైంది. ముఖ్యంగా 2015 నుంచి 2022 వరకు మార్కెట్లోకి వచ్చిన కార్లపై ఈ అధ్యయనం నిర్వహించారు. కార్లు అగ్ని ప్రమాదానికి గురైనప్పుడు క్యాబిన్లో మంటలు వ్యాపించకుండా ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ఉపయోగిస్తారు. సీట్లు, ఇంటీరియర్ తయారీలోనూ దీనిని వినియోగిస్తారు. రక్షణ కోసం వాడే ఈ కెమికల్స్ కారణంగానే ఇప్పుడు క్యాన్సర్ ముప్పు తలెత్తుతున్నదని నిపుణులు చెబుతున్నారు. అమెరికాలో నడిచే 99 శాతం కార్లలో %ుజఖ్రా% అనే ఫ్లేమ్ రిటార్డెంట్ రసాయనాన్ని వాడుతున్నారు. దాంతోపాటు %ుణజఖ్రా, ుజఋా% అనే మరో రెండు ఫ్లేమ్ రిటార్డెంట్లను కూడా ఉపయోగిస్తున్నారు. ఈ రసాయనాలు క్యాన్సర్‌కు కారణమవుతున్నాయి. సగటున రోజుకు ఒక గంట కారు జర్నీ చేసినా ఆరోగ్యానికి ప్రమాదమేనని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ ప్రయాణాలు చేసే వ్యక్తులు, పిల్లలపై ఈ ప్రభావం తీవ్రంగా పడుతుందంటున్నారు.



ముఖ్యంగా శ్వాస సంబంధ సమస్యలు ఏర్పడుతాయని చెబుతున్నారు. పిల్లల్లో తక్కువ పెరుగుదల, ఉబ్బసం, నరాల బలహీనత, ఊబకాయం సహా పలు ఇబ్బందులు తలెత్తుతాయంటున్నారు. ఫ్లేమ్ రిటార్డెంట్ల వినియోగంవల్ల పిల్లల్లో శక్తి గణనీయంగా తగ్గుతున్నట్లు పరిశోధకులు వెల్లడించారు. నిజానికి పెద్దల కంటే పిల్లలు ఎక్కువగా శ్వాస తీసుకుంటారు. దీంతో వారి మీద ఫ్లేమ్ రిటార్డెంట్ కెమికల్స్ ప్రభావం అధికంగా ఉంటుంది. వేసవిలో పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని పరిశోధకులు తెలిపారు. విపరీతమైన వేడి కారణంగా కారు క్యాబిన్‌లో విష రసాయనాలను విడుదల చేసే వాయువులు పెరుగుతాయని వెల్లడించారు. వేసవిలో మరిన్ని శ్వాస సమస్యలు ఏర్పడే అవకాశం ఉందంటున్నారు. పరిస్థితి మరింత తీవ్రమైతే క్యాన్సర్ సోకే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. కారు క్యాబిన్‌లో విడుదలయ్యే విష రసాయనాల నుంచి కొన్ని చిట్కాలు పాటించడం ద్వారా కాపాడుకోవచ్చు. వీలైనంత వరకు షెడ్లు, గ్యారేజీలలో కార్లు పార్కింగ్ చేసే సమయంలో విండోలు ఓపెన్ చేసి పెట్టాలి. టాక్సిక్ ఫ్లేమ్ రిటార్డెంట్ వాడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. జర్నీకి కొద్ది సేపటి ముందు కారు అద్దాలు ఓపెన్ చేయాలి

# హమాస్ చీఫ్ సిన్వార్ స్థానాన్ని చేపట్టేదెవరు..? రేసులో పలువురి పేర్లు

ఇజ్రాయెల్‌తో పోరులో హమాస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలిన విషయం తెలిసిందే. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించిన ఆ మిలిటెంట్ గ్రూప్ అధినేత యహ్యా సిన్వార్ ను ఐడీఎఫ్ మట్టుబెట్టింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. గాజాలోని రఫా పట్టణంపై ఐడీఎఫ్ ఈ నెల 7న చేసిన దాడిలో సిన్వార్ హతమైనట్టు ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ మంత్రి కట్జ్ నిర్ధారించారు. యహ్యా సిన్వార్.. హమాస్ మిలిటరీ విభాగంలో



కీలక వ్యక్తిగా ఎదిగారు. ఐడీఎఫ్ దాడుల్లో సిన్వార్ మృతి చెందడం ఆ గ్రూప్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఇప్పుడు ఆ మిలిటెంట్ గ్రూప్‌ను ముందుండి నడిపించేది వెరన్నదానిపై విస్తృతంగా చర్చ నడుస్తోం ది రేసులో పలువురు ఉన్నత స్థాయి నేతల పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇందులో హమాస్ వ్యవస్థాపకుల్లో ఒకరైన మహమ్మద్ అల్ జహర్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆయన హమాస్ గ్రూప్‌ను ముందుండి నడిపిస్తాడని వార్తలు వస్తున్నాయి. అదే సమయంలో సిన్వార్ సోదరుడు మహమ్మద్ సిన్వార్ పేరు సైతం ప్రచారంలో ఉంది. హమాస్ పొలిటికల్ బ్యూరో సీనియర్ సభ్యుడు మౌసా అబు మార్జొక్, హమాస్ మిలిటరీ వింగ్ కమాండర్ మొహమ్మద్ దీఫ్, హమాస్ పొలిటికల్ బ్యూరో ఖలీల్ అల్ హయ్యా, ఖలేద్ మషాల్ సహా పలువురి పేర్లు ప్రచారంలో ఉన్నాయి. 1962లో జన్మించిన సిన్వార్ గాజాలోని ఇస్లామిక్ యూనివర్సిటీ ఆందోళనల్లో పాల్గొనడంతో ఇజ్రాయెల్ 1980లో అరెస్ట్ చేసింది. గ్రాడ్యుయేషన్ పూర్తయిన తర్వాత ఇజ్రాయెల్‌పై పోరాటానికి ఆయుధాల ప్రయోగంలో శిక్షణ పొందిన వారిని నియమించి ఒక సంస్థను స్థాపించాడు. కాసమ్‌బ్రిగేడ్స్‌గా పేరొందిన ఆ గ్రూప్ తర్వాత హమాస్ మిలటరీ వింగ్‌గా మారింది. అనంతరం అతడిని అరెస్ట్ చేసిన ఇజ్రాయెల్ 426 ఏండ్ల జైలు శిక్ష విధించింది. 23 ఏండ్లు అతను ఇజ్రాయెల్ జైలులో గడిపాడు. 2011లో ఖైదీల ఒప్పందంతో విడుదలయ్యాడు. 2014లో హమాస్‌లో ప్రధాన నేతగా ఎదిగాడు. గత ఏడాది దాడిలో ప్రధాన పాత్ర పోషించాడు. గత ఏడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో సిన్వార్ ప్రధాన వ్యూహకర్తగా వ్యవహరించారు. అప్పటి నుంచి ఇజ్రాయెల్ వాంటెడ్ లిస్టులో ఉన్న సిన్వార్ జాడను కనిపె ట్టడం ఇజ్రాయెల్‌కు కష్టతరంగా మారింది. గాజాలో నిర్మించిన సొరంగాల్లో ఆయన ఎక్కువగా ఉండేవారు. ఇదే క్రమంలో అప్పటివరకు హమాస్ చీఫ్‌గా ఉన్న ఇస్మాయిల్ హనియా ఇరాన్‌లోని టెహ్రాన్‌లో ఉండగా, ఆగస్టులో ఇజ్రాయెల్ మట్టుబెట్టడంతో ఆయన స్థానాన్ని సిన్వార్ స్వీకరించారు.

# మనుషుల నిజస్వరూపం బయటపడేది అప్పుడే...! అసలు రంగు చూడాల్సిందే..

జీవితం చాలా విచిత్రమైనది. ఏ క్షణంలో ఏం జరుగుతుందో ఎవరూ ఊహించనట్లే.. ఏ వ్యక్తి ఎలాంటి సందర్భంలో ఏ విధంగా ప్రవర్తిస్తారో కూడా అంచనా వేయలేం. పరిస్థితిని బట్టి వారి నిజస్వరూపం బయటపడుతుంది. మనం ఎంత దూరంగా లేదా దగ్గరగా ఉండాలో హెచ్చరిస్తుంది. అయితే ఇన్నాళ్లు మన పక్కనే ఉండి మంచి అనే మాస్క్ వేసుకుని తిరుగుతున్న వ్యక్తి అకస్మాత్తుగా మాస్క్ తీసేస్తే చాలా మంది తట్టుకోలేరు. కాగా అలాంటి మాస్క్ తీసి.. అసలైన క్యారెక్టర్ ను బయటపెట్టే సందర్భాలు కొన్ని ఉంటాయని చెప్తున్న నిపుణులు.. అవేంటో వివరిస్తున్నారు. అలా జరిగినా కూడా తట్టుకొని నిలబడాలని సూచిస్తున్నారు. లైఫ్ ఎప్పుడు పట్టుపరుపులు మాత్రమే ఇవ్వదు. కొన్నిసార్లు నేలపై ఉన్నావని కూడా గుర్తుచేస్తుంది. అలాంటి సంక్షోభ సమయమే అసలు మిత్రులు, నకిలీ దోస్తులు, దగ్గరి బంధువులు దూరం పెట్టడం, దూరపు చుట్టాల్లోనూ దగ్గరితనం కనిపించడం చూపిస్తుంది. ఇలాంటి గందరగోళ సమయాల్లోనే మనిషి నిజమైన రంగులను ప్రదర్శించే అవకాశం ఉంటుంది. అంతేకాదు ఒక వ్యక్తి సంక్షోభం సమయంలో ప్రతిస్పందించే విధానం కూడా ఈ కోవలోకే వస్తుంది. పరిస్థితికి భయపడుతున్నాడా? ప్రశాంతంగా సంయమనంతో ఉన్నాడా? బాధ్యత తీసుకుంటాడా లేక ఎదుటివారిపై నిందలు వేస్తాడా? అనేది నిర్ణయిస్తుంది. జీవితంలో ఎదురయ్యే నైతిక సందిగ్ధత.. మన విలువలు, సూత్రాలను నిజంగా పరీక్షించే క్షణం. కడుపున పుట్టిన వారు అయినా.. కన్న తల్లిదండ్రులు అయినా.. తప్పు చేస్తే తప్పు అని చెప్పేంత గొప్ప గుణం కలిగి ఉంటామా లేదా అనేది చెప్తుంది. ఎలాంటి పరిస్థితి ఎదురైనా నిజాయితీకి కట్టుబడి ఉంటామా లేక అసౌకర్య పరిస్థితికి తలొగ్గి తప్పును కప్పి పుచ్చుతామా అనేది నిర్ధారిస్తుంది. సౌలభ్యం, సంస్కారం మధ్య ఏది ఎంచుకుంటామో.. మన వ్యక్తిత్వం ఏంటో ఈ నైతిక సందిగ్ధత బయటపెడుతుంది. ఒక వ్యక్తి నిజమైన వ్యక్తిత్వం బయటపడేది ఊహించని శక్తిని పొందిన సమయం. అకస్మాత్తుగా అధికారం లేదా నియంత్రణ శక్తిని పొందితే వారి ప్రవర్తన నాటకీయంగా మారుతుంది. యజమానిగా అధికారం చెలాయిస్తారా లేక తమ పవర్ ను బాధ్యతాయుతంగా, న్యాయం కోసం ఉపయోగిస్తారా తెలుపుతుంది. తక్కువ స్థాయిలో ఉన్నప్పుడు దయ, వినయం కలిగి ఉండటం సులభం. కానీ అగ్రస్థానంలో ఉన్నప్పుడు ఎలా వ్యవహరిస్తారనేది మీ అసలైన క్యారెక్టర్ ను రివీల్ చేస్తుంది. వైఫల్యం మనిషిని ఉత్తమంగా పరీక్షించే పరిస్థితి. జీవితం మన చేతుల్లో ఉన్నప్పుడు మనోహరంగా, సానుకూలంగా ఉండటం సులభం. కానీ ఎదురుదెబ్బలు తగిలినప్పుడే మన నిజస్వరూపం బయటపడుతుంది. వైఫల్యం ఎదుర్కొన్నప్పుడు తప్పుకుంటారా లేక మళ్లీ ప్రయత్నిస్తారా? తమ చర్యలకు బాధ్యత వహిస్తారా లేదా ఇతరులను నిందిస్తారా? తప్పుల నుండి నేర్చుకుంటారా లేదా పునరావృతం చేస్తారా? అనేది తెలుస్తుంది. మొత్తానికి ఓటమి మన స్థితిస్థాపకత, సంకల్పాన్ని పరీక్షిస్తుంది. ఇది మన వేషాలను తీసివేసి, నిజమైన రంగులను బయటకు తెస్తుంది. ఒక వ్యక్తి అసలు రంగు బయటపెట్టే పరిస్థితుల్లో ఒత్తిడి ఒకటి. ఇది ముఖం వెనుక ఉన్న మాస్క్ తొలగించి.. అత్యంత ప్రామాణికమైన స్వభావాలను బహిర్గతం చేస్తుంది. ఒత్తిడిలో ఉన్నప్పుడు కొంతమంది చిరాకు, అసహనానికి గురవుతారు, మరికొందరు ప్రశాంతంగా, కంపోజ్‌గా ఉంటారు. కొందరు వెనక్కి వెళ్లి తమను తాము ఒంటరిగా చేసుకోవచ్చు. ఇంకొందరు మద్దతు కోసం చేరుకోవచ్చు. ఈ సవాలు సమయాల్లో ఒత్తిడితో మనకు ఇష్టం ఉన్నా లేకపోయినా మార్పు అనేది జీవితంలో ఒక భాగం. కానీ ఊహించని మార్పులకు మనం ఎలా స్పందిస్తామో మన క్యారెక్టర్ ను డిసైడ్ చేస్తుంది. ఉదాహరణకు ఉన్న ఊరును వదిలి వెళ్లాలనేది



ఆకస్మిక నిర్ణయం అయినప్పుడు కొందరు భయపడతారు. వెళ్లేందుకు సంకోచిస్తారు. ఇంకొందరు దాన్ని సవాలుగా స్వీకరిస్తారు. మరో మెట్టు ఎదిగేందుకు వాడుతారు. అంటే ఈ పరిస్థితి బలం, స్థితిస్థాపకత, వృద్ధికి వారి సామర్థ్యాన్ని వెల్లడిస్తుంది. చాలా మందికి గాసిప్స్ మాట్లాడుకోవడం అంటే చాలా ఇష్టం. ఒక దగ్గర గుమిగూడినప్పుడు.. అక్కడ లేని వ్యక్తి గురించి చర్చించడం, నెగెటివ్ చేయడం కామన్.

కానీ ఇలాంటి సందర్భాల్లోనూ అలాంటి సమాచారం వ్యాప్తి కాకుండా వ్యతిరేకించడం గొప్ప క్యారెక్టర్ ను ప్రదర్శిస్తాయి. రసవంతమైన ఇన్ఫర్మేషన్ చేతిలో ఉన్నప్పుడు కూడా గాసిపింగ్ కు అవకాశం ఇవ్వకపోవడం నిజంగా గొప్ప విషయమే. మనం సక్సెస్ అయినప్పుడు ఇంకొకరు విజయవంతమైతే ఓకే కానీ మనకు ఫెయిల్యూర్ ఎదురైనప్పుడు ఎదుటివారు సక్సెస్ అయితే మన రియాక్షన్ ఎలా ఉంటుందనేది.. అసలు స్వరూపాన్ని బయటపెడుతుంది. సంతోషిస్తారా?

## రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముందడుగు వేసిన, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పెద్దవంగర: పెద్దవంగర మండలంలోని వడ్డేకోతపల్లి గ్రామంలో సాగునీటి సమస్యను పరిష్కరిం చేందుకు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తన స్వంత ఖర్చులతో కెనాల్ క్లినింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. గ్రామ ప్రజల నుంచి వచ్చిన వినతులకు సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యేకంగా వడ్డేకోతపల్లి గ్రామానికి చేరుకుని కెనాల్ క్లినింగ్ పనులకు కొబ్బరికాయ కొట్టి శుభారంభం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా పాల్గొన్నారు. వడ్డేకోతపల్లి కెనాల్ నుంచి చిన్న చెరువు వరకు సాగు నీరు దిగలేని పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో, మురుగు, మట్టి, చెత్త తొలగించి కాలువను శుభ్రపరచే పనులను చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ, రైతుల సమస్యలే నా సమస్యలు, ప్రభుత్వ సహాయం ఆలస్యం అయినా, ప్రజాప్రతినిధిగా నా బాధ్యత నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉ న్నాను. కేవలం అధికారికంగా కాకుండా, వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుని ఈ పనులు చేపట్టాను, అని పేర్కొన్నారు..టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజా సమస్య లపై ఎమ్మెల్యే గారి స్పందన, ప్రజల పట్ల గల బాధ్యతాయుత వైఖరి యశస్విని రెడ్డి గారి నాయకత్వానికి అద్దంపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ తరపున ప్రజలకు సేవ చేయడమే మా నైతిక బాధ్యత, అని కొనియాడారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్థులు, రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మరణించిన వారి కుటుంబానికి పరామర్శ



జమ్మికుంట: ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జమ్మికుంట మండల ప్రధాన కార్యదర్శి యామ రవీందర్, తండ్రి యామ నర్సయ్య, మరణించగా రోజున శాయంపేట గ్రామంలో వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, నాయకులు జవ్వాజి కుమారస్వామి, యువజన విభాగం కన్వీనర్ అన్నం ప్రవీణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూడెడ్ల కుమారస్వామి, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి ఆరే రమేష్ రెడ్డి, నాయకులు గురుకుంట్ల రాజీరు, విష్ణు, మహేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

# సరొగసీ -సమస్యలు

మాతృత్వంలోని మధురిమ సెంటిమెంట్‌ను సొమ్ము చేసుకునేందుకు వీధికో ఫెర్టిలిటీ సెంటర్ వెలుస్తున్నది. ఆలస్యంగా పెండ్లిళ్లు కావడం, కాలుష్యం, జీవనశైలి ఇబ్బందులు, రకరకాల అనారోగ్య సమస్యల కారణంగా సహజ పద్ధతిలో గర్భం దాల్చడంలో సమస్యలున్నవారికి ఐవీఎఫ్, ఐయూఐ వంటి ప్రక్రియల ద్వారా మాతృత్వ భాగ్యాన్ని కలిగిస్తారు. కచ్చితమైన లెక్కలు తెలుసుకోవడం సాధ్యం కానప్పటికీ ఈ మార్కెట్ విలువ ఒక అంచనా ప్రకారం రూ.6,000 కోట్ల నుంచి రూ.25 వేల కోట్ల మధ్యన ఉంటుంది. ఈ ఫెర్టిలిటీ సెంటర్లలో ఇటీవలి కాలంలో సరొగసీ అనే మరో ప్రక్రియ వచ్చిచేరింది. దీనిని తెలుగులో 'అద్దె గర్భం' అంటున్నారు. మాతృత్వాన్ని బూటకంగా మార్చేసేది సరొగసీ అయితే, ఫెర్టిలిటీ సెంటర్లు ధనాశతో ఏకంగా సరొగసీనే బూటకంగా మార్చేస్తున్నాయని 'సృష్టి' ఉదంతం తెలియజేస్తున్నది. ఈ వివాదాస్పద ఐవీఎఫ్ సెంటర్ అద్దె గర్భం సేవల పేరిట బోలెడు డబ్బు వసూలు చేసి ఎవరి బిడ్డనో కొనుక్కువచ్చి కట్టబెట్టింది. సొంత సంతానం మీది మోజుతో తల్లిదండ్రులు సరొగసీ సేవలను ఎంచుకోగా, పదే పదే బిడ్డకు ఆరోగ్య సమస్యలు తలెత్తుతుండటంతో డీఎన్ఏ పరీక్షలు చేయించారు. దీంతో ఆ బిడ్డ తమ సంతానమే కాదని బండారం బయటపడింది. ఈ కేంద్రాలపై నియంత్రణలు, తనిఖీలు ఎంత గొప్పగా ఉన్నాయో ఈ ఉదంతం తెలియజేస్తున్నది. మాతృత్వానికి మహోన్నతమైన స్థానమిచ్చే మన దేశంలో 'అద్దె-గర్భం' అనే రెండు మాటల కలయికే కొంచెం ఇబ్బందిగా అనిపిస్తుంది. వీటికోసం అనేకమంది విదేశాల నుంచి భారత్‌కు చాలామంది వస్తుండటంతో కృత్రిమ గర్భధారణ వ్యాపారం మూడు పువ్వు లూ ఆరు కాయలూ అన్నట్టుగా ఎదిగింది. గర్భాశయాన్ని రియల్ ఎస్టేట్ తరహాలో అద్దెకు ఇస్తుండటంతో మాతృత్వం మార్కెట్ సరుకైం ది. అదే సమయంలో అనేక సామాజిక సమస్యలు తలెత్తడంతో విదేశీయులకు సరొగసీ సేవలు అందించడాన్ని ప్రభుత్వం నిషేధించింది. 2021లో తెచ్చిన చట్టం కేవలం స్వదేశీయులకు దీన్ని పరిమితం చేసింది. అదీ ధనాశ లేకుండా కేవలం సద్భావనతో చేయాలనే ఆదర్శాన్ని అందులో ఘనంగా ప్రకటించింది. అంటే ఖర్చులు మాత్రం ఇస్తారు. గర్భానికి ఖరీదు కట్టి అద్దె చెల్లించడం ఉండదన్న మాట. సరొగసీ



సేవలు ఇచ్చిపుచ్చుకునేవారి వయసు, అందుకు సంధానం చేసే ఫెర్టిలిటీ సెంటర్లలో అనుసరించాల్సిన పద్ధతులపై ఎన్నో నిబంధనలు అందులో ఉన్నాయి. కేం ద్రం చట్టమైతే తెచ్చింది కానీ, దాని అమలుపై అంతగా శ్రద్ధ చూపలేదు. దీని ఫలితమే తాజా గా సంచలనం సృష్టిస్తున్న నకిలీ సరొగసీ కేసు. ఈ నేపథ్యంలో ఫెర్టిలిటీ సెంటర్లలో జరుగుతు న్న అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఐవీఎఫ్ ప్రక్రియకు అవసరమైన అండాలు, వీర్యకణాలు లేని దంపతులకు వాటిని ఆయా కేంద్రాలు కొంత సొమ్ము తీసుకుని సరఫరా చేస్తాయి. వీటిని అధికారికంగా దాతల నుంచి కాకుండా పేదలు, నిస్సహాయ వర్గాల నుంచి సేకరిస్తున్నారు. ఐవీఎఫ్‌తో ఫలదీకరణం చెందిన పిండాన్ని గర్భంలో ప్రవేశపెట్టే ముందు పీజీటీ జన్యు పరీక్షలు జరుపుతున్నారో, లేదో తెలియదు. అసలు ఆ పరీక్ష ల్లో సిసలైన ఫలితాలు వస్తాయా, రావా అనేది మరో ప్రశ్న.

ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశం మనది. మొన్నటిదాకా చైనా దక్కించుకున్న మొదటి స్థానం ఇటీవలే భారత్ సొం తం చేసుకున్నది. జన సంపదకు కొదవ లేని దేశంలో కృత్రిమ గర్భధారణతో పిల్లల్ని కన డం అవసరమా? అనే వాదనలుండనే ఉ న్నా యి. నిజానికి అనాథల సమస్యకూ, వారసుల ఆకాంక్షకూ దత్తత అనే పరిష్కారమార్గం ఉం డనే ఉన్నది. అయితే ఆచరణాత్మకత, సెంటిమెంట్ చాలా సందర్భాల్లో పరస్పర విరుద్ధ దిశల్లో పోతాయనేది తెలిసిందే. రక్తం పంచుకుపుట్టిన బిడ్డనే కావాలంటే సమస్యలు ఎదుర్కోక తప్పదు. ఈ పరిస్థితుల్లో ప్రామాణికమై న రీతిలో విధివిధానాలను మరింత కఠినంగా రూపొందించడం, వాటిని కచ్చితంగా అమలు చేయడం ఒక్కటే పరిష్కారం. అంతే తప్ప మాతృత్వాన్ని, సంతాన సౌభాగ్యాన్ని లాభసా టి వ్యాపారానికి బలిచేయడం ఎంతమాత్ర మూ సమర్థనీయం కాదు.

## మిమ్స్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి : ఐబీ చౌరస్తాలో ధర్నా

మంచిర్యాల : జిల్లా కేంద్రంలోని జూనియర్ మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మృతురాలు కొత్తపల్లి. సహస్ర కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. వీరికి జిల్లాలోని వివిధ పార్టీలు, విద్యార్థి సంఘాల నాయకులు మద్దతుగా నిలిచారు. లక్షట్టిపేట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొత్తపల్లి సహస్ర జిల్లా కేంద్రంలోని మిమ్స్ కళాశాలలో బైపీసీ రెండో సంవత్సరం చదువుతుంది. మంగళవారం సాయంత్రం కళాశాల మూడవ అంతస్తు నుంచి పడి తీవ్రగాయాల పాలయింది. సహస్రను జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి నుంచి హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందింది. సహస్ర కుటుంబానికి న్యాయం చేయాలని, ఆ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఆమె కుటుంబ సభ్యులు ఆందోళన నిర్వహించారు. పట్టణంలోని ఐబీ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. వారికి మద్దతుగా విద్యార్థి సంఘాలు సైతం ఆందోళన నిర్వహించారు. ఎట్టి పరిస్థితుల్లో మిమ్స్ కళాశాల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనుమతులు లేకుండా నడిపిస్తున్న యాజమాన్యం పై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని విద్యార్థి సంఘాలతో పాటు, కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు.

## యూరియా కొరత లేకుండా చూడాలి

జయశంకర్ భూపాలపల్లి:
రైతులకు సమస్య రాకుండా యూరియా సరఫరా చేయాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఐడిఓసీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి యూరియా లభ్యతపై వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల అధికారులు, సహకార సంఘాల చైర్మన్లు తో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని తెలిపారు. కొన్ని చోట్ల పట్టాదారు పాసు పుస్తకం ఉన్నప్పటికి రైతులకు మాత్రమే యూరియా పంపిణీ చేస్తున్నారని అలా కాకుండా పట్టా పుస్తకం లేని రైతులకు ఆధార్ కార్డు ప్రామాణికంగా తీసుకుని రైతులకు యూరియా ఇవ్వాలని తెలిపారు. అధిక ధరలకు ఎరువులు విక్రయాలు చేస్తే దుకాణం లైసెన్స్ రద్దు చేసి, పోలీస్ కేసులు నమోదు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే నడపలేని సీఈవోలపై ఎందుకు చర్యలు తీసుకోవడం



లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కావాలని కొందరు దళారులు రైతులను ఇబ్బందులకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నారని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.
చిట్యాల మండలంలో యూరియా కొరత ఉంది, ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేశారా లేదా కో అపరేటివ్ వ్యవస్థ వల్ల రైతులకు ఇబ్బంది రానీయొద్దని సహకార అధికారికి సూచించారు. చిట్యాల రైతులు మొగుల్లపల్లి వెళ్తున్నారు అందువల్ల వారికి సమస్యలు వస్తున్నాయని, చిట్యాలలో యూరియా విక్రయాలు చేయాలని స్పష్టం చేశారు. రైతులకు నష్టం చేసే వ్యక్తులను ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, వ్యవసాయ అధికారి బాబూరావు, సహకార అధికారి వాలియా నాయక్, మార్క్ ఫెడ్ అధికారి శ్యామ్, సహకార సంఘాల సీఈఓలు తదితరులు పాల్గొన్నారు.

# మాయమవుతున్న మానవ విలువలు !

మాయమవుతున్నదమ్మా..మనిషన్న వాడు అన్న చందంగా మన సమాజాం తయారయ్యింది. హత్యలు, హత్యాచారాలు,అకృత్యాలు నిత్యకృత్యం అయ్యాయి. అమ్మాయిలు కనిపిస్తే అ÷-యాచారం చేసి చంపేస్తున్నారు. కాలేజీలకు వెళ్లాలంటేనే భయంకర పరిస్థితులు ఉన్నాయి. తోటి విద్యార్థి లేదా పాఠాలు చెప్పే టీచర్లు ఎవరు కాటేస్తారో తెలియని పరిస్థితి ఉంది. అత్యాచారంతో పాటు ఏకంగా హత్యలు చేసేస్తు న్నారు. ప్రతిఘటించినా కిరాతకంగా చంపేస్తున్నారు. మృగాళ్ల రాక్షసప్రవృత్తి మితిమీరి పోతోంది. భర్తలను చంపే భార్య..భార్యలను చంపే భర్తలు..ప్రేమ పేరుతో చంపే కుర్రాళు ..ఒంటరిగా వెళ్ళిన అమ్మాయిని కాపుకాసి ఎత్తుకెళ్లు హత్యాచారం చేయడం వంటివన్నీ నిత్యం చూస్తున్నాం. ఉపాధ్యాయ విద్యార్థిని పట్ల ఓ అధ్యాపకుడే వేధింపులకు పాల్పడితే..; కళాశాలకు వెళ్లిన విద్యార్థిని విగతజీవిగా తుప్పల్లో పడి ఉంటే ... మహిళలకు ఇంకేం భద్రత ఉన్నట్లు... భర్తలను వదించుకునే భార్యల క్రమసంఖ్య పెరుగు తోంది. ప్రియుడి మోజుల చంపేవారు కొందరు....ప్రియురాలి కోసం భార్యలను వదిలించుకునే వారు మరికొందరు... ఆస్తుల పంచాయితీల్లో అన్నాతమ్ములమనే భావన పోతోంది. అన్నను తమ్ముడు చంపడమో..తమ్ముడిని అన్నను చంపడమో మామూలు విషయం అయ్యింది. మద్యానికి బానిసలై తల్లిదండ్రులను కడతేరుస్తున్నారు. తల్లులను, తండ్రులను కడతేర్చడానికి వెనకాడడం లేదు. ఇలా దేశంలో ఎక్కడ చూసినా రోజుకు డజన్ల కొద్దీ సంఘటనలు వినాల్సి వస్తోంది. పోలీసులు అన్నా..జైలు అన్నా భయం లేకుండా పోతోంది. కొన్ని రోజులు జైలుకు వెళ్లి వద్దాంలే అన్న ధోరణి కనిపిస్తోంది. జైలుకు వెళతామన్న జ్ఞానం లేకుండా కడతేరు స్తున్నారు. ఇక అత్యార ఘటనలకు అడ్డూ అదుపు లేకుండా పోతోంది. ఇటీవల హైదరాబాద్‌లో ఓ కూతరు ప్రియుడితో కలసి తల్లిని హత్య చేయించింది. వరంగల్‌లో ప్రియురాలు మోజులో పడి భార్యను నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల ఓ డెంటిస్ట్ ఆత్మహ్తాయ చేసుకుంది. ఇలా ఒకటనికాదు..వందలకొద్దీ అనేక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. సమాజంలో పడిపోతున్న విలువలు, పెరుగుతున్న విష సంస్కృతికి నిదర్శనంగా నిలుస్తున్నాయి. కోల్‌కతాలో వరుస హత్యాచార ఘటనలు..ఆందోళన కలిగించాయి. కోల్‌కత్తా లాకాలేజీ విద్యార్థినిపై సహ విద్యార్థుల అత్యాచారం,ఐఐఎం విద్యార్థినిపై కళాశాల హాస్టల్లోనే అఘాయిత్యం జరిగాయి. బెంగాల్‌లో అధికార పార్టీకి చెందిన విద్యార్థి సంఘం నాయకులు ఈ దుర్మార్గం వెనుక ఉన్నారని వార్తలు వచ్చాయి. గతేడాది ఆగస్టు 9వ తేదీన కోల్‌కతాలోని ఆర్‌జి కర్ హాస్పటల్లో జూనియర్ డాక్టర్ అత్యాచారానికి, హత్యకు గురి కావడం దేశవ్యాప్త ఆందోళనలకు దారి తీసింది. జాతీయ నేర నివారణ విభాగం గణాంకాల ప్రకారం.. దేశంలో రోజుకు 86 అత్యాచారాలు నమోదవుతున్నాయి. ఇందులో 90 శాతం దారుణాలు తెలిసిన వ్యక్తుల ద్వారానే జరుగు తుండడం గమనార్హం. బాధితుల్లో 10 శాతం మంది 18ఏళ్ల లోపు వారు కాగా, 66శాతం మంది 18-30 ఏళ్ల లోపువారు. దేశంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న హత్యాచార ఘటనలు ఆందోళన కలిగిస్తున్నారు. దేశంలో,రాష్ట్రంలో విద్యార్థినులపై జరుగుతున్న దారుణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. సామాజికంగా, శాంతిభద్రతల పరంగా మన వెనుక బాటుతనాన్ని, పాలకుల నిర్లక్ష్య, నిర్లిప్త ధోరణులను ఎత్తి చూపుతు న్నాయి. చదువుకునే చోట విద్యార్థినులకు తగిన భద్రత కరువైన సంఘటనలు ఇటీవల అనేకం వెలుగు చూశాయి. విద్యా నైపుణ్యాలను అందించి, వికాసానికి తోడ్పాడాల్సిన విద్యాలయ ప్రాంగణాలు కూడా అమ్మాయిల పట్ల అభద్రతా వలయాలుగా మారటం విచారకరం. ఒడిషాలో బిఇడి విద్యార్థిని తనపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్న అధ్యాపకుడి మీద ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకపో వడం దారుణం. బాధితురాలి ఆవేదనపై సంబంధిత అధికారులు, పోలీసులు తగు విధంగా స్పందించనప్పుడు - అది వేధించేవాడికి మరింత బలమవుతుంది. ధైర్యాన్ని కూడగట్టుకొని ఫిర్యాదు చేసిన బాధితురాలి ఆత్మస్థయిరాన్ని దెబ్బ తీస్తుంది.ఈ దుస్థితే భవిష్యత్తు లో ఉపాధ్యాయినిగా ఎదగాల్సిన విద్యార్థిని బలన్మరణానికి దారి తీసింది. ఫిర్యాదు చేసినప్పుడు స్పందించని కళాశాల యాజమాన్యం పైనా, అధికారుల పైనా ఒడిశాలో పెద్దఎత్తున నిరసన వ్యక్తమవు తోంది. విద్యార్థి సంఘాలు గురువారం రాష్ట్ర బంద్ పాటించాయి. కడప జిల్లా పొద్దుటూరుకు చెందిన ఇంటర్ విద్యార్థిని కళాశాలకు వెళ్లి, గండికోటలో అనుమానాస్పద స్థితిలో విగతజీవిగా కనిపించింది. ఏం జరిగిందో పోలీసు దర్యాప్తులో తేలాల్సి ఉంది. కొద్ది రోజుల క్రితం కాకినాడ రంగరాయ వైద్య కళాశాలలో పారా మెడికల్ విద్యార్థినులు... తమను ల్యాబ్ అసిస్టెంటు, మరో ముగ్గురు సిబ్బంది లైంగిక వేధింపులకు గురి చేస్తున్నట్టు- ఫిర్యాదు చేశారు. ఏలూరులోని స్పోర్ట్స్ అథారిటీ- ఆఫ్ ఇండియా కేంద్రంలో క్రీడాకారిణుల పట్ల కోచ్‌లు లైంగిక వేధింపులకు పాల్పడినట్టు- గత నెలలో వచ్చిన వార్తలు సంచలనం కలిగించాయి. చదువుకున్న చోట, శిక్షణ పొందుతున్న చోట విద్యార్థినులకు రక్షణ లేకపోవటం అత్యంత విచారకరం. తమ మాట వినకుంటే భవిష్యత్తుకు నష్టం కలిగి స్తామన్న బెదిరింపులతో కొంతమంది శిక్షకులు, అధ్యాపకులు, సిబ్బంది వికృత చేష్టలకు పాల్పడడం నిత్య కృత్యంగా మారుతోంది. ఇలాంటి వాటిపై కొద్దిపాటి సమాచారం తమ దృష్టికి వచ్చినా యాజమాన్యాలూ, అధికారులూ తక్షణ చర్యలు తీసుకోవాలి. ఏ పేరుతో ఆలస్యం చేసినా అది దుర్మార్గుల దుశ్చేష్టలకు ఊతమిచ్చినట్టే అవుతుంది. అలాగే, నేర నిరూపణ చేయటంలోనూ పోలీసు యంత్రాంగం తరచూ విఫలమ వుతోంది. సంచలనం కలిగించిన ఆయేషా, రిషితేశ్వరి ఉ దంతాలు రెంటిలోనూ నిందితులకు శిక్ష పడలేదు. దర్యాప్తులో చోటు- చేసుకునే వైఫల్యాలు కూడా నేర ప్రవర్తకులకు పరోక్ష ధైర్యాన్నిస్తాయి. ఈ విష సంస్కృతికి అడ్డుకట్ట వేయాలంటే కఠిన శిక్షలు విధాల్సిందే. మరణశిక్షలకు సైతం వెనకాడరాదు. అలాగే చిన్నిప్పటి నుంచే విలువలతో కూడా పాఠ్యాం శాలు బోధించాలి. మన కుటంబ వ్యవస్థ గురించి బోధనలు జరగాలి. హితోపదేశాలకు సంబంధించిన పాఠాలు చెప్పాలి. మొక్కై వంగనిది మానై వంగునా అన్నట్లుగా మన పాఠ్యాంశాలను మార్చుకోవాల్సి ఉంది. ఉరుకులు పరుగుల జీవితంలో పిల్లల నడవడిని తల్లదండ్రులు పట్టించుకోవడం లేదు. మళ్లీ మన విద్యావిధానం, విలువలు, సంస్కృతి తదితర అంశాలనో బోధనగా చేర్చి మార్పునకు కృషిచేయాల్సి ఉంది. సమజాంలో టీచర్లు ముందుగా మారాలి. రాజకీయ నాయకులు, మేధావులు ఉత్తమ విద్యావిధానం కోసం పాటుపడాలి. అప్పుడే కొంతయినా మార్పు రాగలదు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న, రైతాంగ వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి..**



జమ్మికుంట: ఇల్లంతకుంట మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం మండలం మహాసభ తిప్పరపోయిన శ్రీకాంత్, అధ్యక్షతన నిర్వహించారు. మహాసభను ఉద్దేశించి వర్ణ వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ, కేంద్రలోని బిజెపి ప్రభుత్వం నూతన మార్కెట్ చట్టాన్ని ఉ పసంహరించుకోవాలని, పెంచిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని. సి2 ప్లస్ 50 శాతం ప్రకారం మద్దతు ధరల చట్టం చేయాలని, రైతు రుణాలు రద్దు చేయాలని, కౌలు రైతుల రక్షణకు సమగ్ర చట్టం చేయాలని, ఇండో అమెరికన్
ఫ్రీట్రేడ్ అగ్రిమెంట్లు తిరస్కరించాలని, ఉపాధి హామీ పథకం 200 రోజులకు, రోజువారీ కూలీ రూ.600కు పెంచాలని, విద్యుత్తు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని ,నూతన వ్యవసాయ మార్కెట్ పాలసీని వెంటనే రద్దు చేయకపోతే రైతాంగం తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించే పంటల ఉత్పత్తులకు కనీస మద్దతు ధర కేటాయించి, కొనుగోలు చేయాలన్నారు. ఈ మహాసభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము, జవాజి అనిల్, వోజ్యోతుల రవి, నల్లగొండ రమేష్, కౌశిక్, వెంకటేశ్వర్లు, సురేష్, కుమార్, ప్రశాంత్, ఎల్లయ్య, శ్రీకాంత్, తిరుపతి, మల్లయ్య, రైతులు, పాల్గొన్నారు...



# రోజూ ఉదయం పరగడుపునే కలబంద రసాన్ని తాగి చూడండి..

మన చుట్టూ ప్రకృతిలో అనేక రకాల మొక్కలు ఉంటాయి. వాటిల్లో ఔషధ గుణాలు ఉండే మొక్కలు చాలానే ఉన్నాయి. అలాంటి మొక్కల్లో కలబంద కూడా ఒకటి. కలబంద ఆకుల్లో ఉండే గుజ్జును సౌందర్య సాధన ఉత్పత్తుల్లో ఉపయోగిస్తారు. అయితే కలబంద ఆకుల గుజ్జుతో తయారు చేసే కలబంద రసాన్ని మనం తాగవచ్చు. దీన్ని రోజూ ఉదయం తాగాల్సి ఉంటుంది. ఈ రసాన్ని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. కలబంద రసాన్ని సేవిస్తే పలు వ్యాధులు నయమవుతాయని అంటున్నారు. ఈ రసంలో అమైలేజ్, లైపేజ్ అనే ఎంజైమ్‌లు ఉంటాయి. ఇవి కొవ్వులు, పిండి పదార్థాలను జీర్ణం చేయడంలో సహాయం చేస్తాయి. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. అజీర్తి ఏర్పడదు. అలాగే గ్యాస్, కడుపు ఉబ్బరం సమస్యల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. **అల్సర్లకు ఔషధం..:** కలబందలో సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ రసాన్ని తాగితే పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. కలబంద రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక పేగులు, జీర్ణాశయంలో వచ్చే వాపులను తగ్గిస్తాయి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ రసాన్ని సేవిస్తుంటే ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (ఐబీఎస్) అనే సమస్య తగ్గుతుంది. అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే అల్సర్లు నయమవుతాయి. కలబంద రసం సహజసిద్ధమైన డిటాక్సిఫైర్ గా పనిచేస్తుంది. ఈ రసాన్ని తాగితే శరీరంలో ఉన్న వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. దీంతో శరీరం అంతర్గతంగా క్లీన్ అవుతుంది. ముఖ్యంగా లివర్, కిడ్నీలు క్లీన్ అవుతాయి. శరీర భాగాలు ఆరోగ్యంగా ఉంటాయి. రక్తాన్ని శుద్ధి చేసేందుకు కూడా కలబంద రసం పనిచేస్తుంది. **రోగ నిరోధక శక్తికి..:** కలబంద రసంలో పాలీ శాకరైడ్స్ ఉంటాయి. ఇవి తెల్ల రక్త కణాలను ఉత్పత్తి చేస్తాయి. దీంతో శరీరం బ్యాక్టీరియా, వైరస్‌లపై పోరాడుతుంది. వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లను తగ్గిస్తుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కలబంద రసంలో విటమిన్ సి కూడా అధికంగానే ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఈ రసంలో ఉండే జింక్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కలబంద రసం సేవిస్తుంటే ఎలాంటి రోగాలు రాకుండా ఉంటాయి. కలబంద రసం చర్మానికి, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇందులో విటమిన్లు ఎ, సి, ఇ ఉంటాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మానికి తేమ లభించేలా చేస్తాయి. దీంతో చర్మం పొడిబారకుండా ఉంటుంది. పొడి చర్మం ఉన్నవారికి ఈ రసం మేలు చేస్తుంది. ఈ రసంలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి కనుక చర్మంపై వచ్చే వాపులు తగ్గిపోతాయి. **శిరోజాల ఆరోగ్యానికి..:** కలబంద రసాన్ని తాగుతుంటే శిరోజాలకు బలం చేకూరుతుంది. శిరోజాలు ఒత్తుగా పెరుగుతాయి, దృఢంగా మారుతాయి. ఈ రసం తాగడం వల్ల శరీర మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనుకునే వారు ఈ రసాన్ని రోజూ తాగుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. షుగర్ ఉన్నవారు ఈ రసాన్ని తాగితే షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు. ముఖ్యంగా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఇలా కలబంద రసం మనకు ఎంతగానో మేలు చేస్తుంది. అయితే దీన్ని 15 నుంచి 20 ఎంఎల్ కన్నా ఎక్కువ మోతాదులో తాగకూడదు. కొందరికి అలర్జీలు వచ్చే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ రసాన్ని తాగకపోవడమే మంచిది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు, చిన్నారులు కూడా ఈ రసాన్ని తాగకూడదు.

# అమెరికా వీసాకు ఇంటర్వ్యూ కష్టాలు..

## సెప్టెంబర్ 2 నుంచి కొత్త రూల్స్



న్యూఢిల్లీ: అమెరికాకు విదేశీయుల రాకను నిరుత్సాహపరుస్తున్న ఆ దేశ పాలకులు అందులో భాగంగా వీసా నిబంధనలను మరింత కఠినతరం చేశారు. దీంతో అమెరికాకు విద్య, ఉపాధి కోసం వెళ్లాలనుకునేవారే కాకుండా పర్యాటకులు కూడా ప్రభావితం కానున్నారు. ఈ నిబంధనలు వచ్చే సెప్టెంబర్ 2 నుంచి అమలులోకి రానున్నాయి. నాన్ ఇమిగ్రెంట్ (వలసదారుడు కానివారు) వీసా దరఖాస్తుల కోసం అమెరికా విదేశాంగ శాఖ కఠిన నిబంధనలను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ నిబంధనల ప్రకారం వీసా కోసం దరఖాస్తు చేసుకొనేవారు ఎవరైనా సరే వ్యక్తిగతంగా ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుంది. ఇంతకుముందు 14 ఏండ్లలోపు బాలలకు, 79 ఏండ్లు దాటిన వృద్ధులకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఉండేది. అమెరికా తీసుకొచ్చిన వీసా నిబంధనల్లో మార్పులు భారతీయులపైనే అధిక ప్రభావం చూపనున్నాయి. బిజినెస్/ పర్యాటకులు, బాలలు, వృద్ధులు కూడా వ్యక్తిగతంగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉండటంతో కాన్సులేట్ కార్యాలయాల వద్ద వేచి ఉండే గడువు భారీగా పెరుగుతుంది. కాలేజీ అడ్మిషన్లు లేదా సెలవుల వంటి పీక్ సీజన్‌లో ఈ ప్రభావం మరింత ఎక్కువగా ఉంటుంది. ఇంతకుముందు విద్యార్థుల్లో కొందరికి డ్రాప్-బాక్స్ ప్రాతిపదికన ఇంటర్వ్యూలకు మినహాయింపు ఉండేది.

# వెన్ను నొప్పికి ఇంటి చిట్కా..

## తలదిండు లేకుండా ఆ యాంగిల్లో పడుకుంటే చాలు..



ప్రస్తుతం అనేకమందిని వేధిస్తున్న ఆరోగ్య సమస్యల్లో వెన్నునొప్పి ఒకటి. చాలామంది బయటకు చెప్పుకోరు కానీ.. ఇదొక సైలెంట్ కిల్లర్‌లా విస్తరిస్తోందని నిపుణులు చెబుతున్నారు. నిశ్చల జీవనశైలి, ఆహారపు అలవాట్లలో మార్పులు, కాల్షియం, విటమిన్ల లోపం వంటివి ఇందుకు కారణం అవుతున్నాయి. సమస్య చిన్నదిగానే అనిపించినా ఆస్పత్రులకు వెళ్తే.. దాని తీవ్రతను బట్టి వేలల్లో ఖర్చు అవుతుంది. అయితే అలాంటి రిస్క్ లేకుండా ఇంటిలోనే పాటించదగ్గ చిట్కాలతో వెన్ను నొప్పిని తగ్గించుకోవచ్చు అంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదెలాగో చూద్దాం.చాలామందికి తలకింద దిండు వేసుకొని పడుకునే అలవాటు ఉంటుంది. ఒకవేళ మీరు వెన్ను నొప్పి తో ఇబ్బంది పడుతుంటే గనుక దిండు వేసుకోకుండా పడుకుంటే ఐదారు రోజుల్లో తగ్గిపోయేఅవకాశం ఉందంటున్నారు హెల్త్ అండ్ ఫిట్‌నెస్ నిపుణులు. ముఖ్యంగా బోర్లా పడుకునేవారికి ఈ చిట్కా అద్భుతంగా పనిచేస్తుంది. ఎందుకంటే.. దిండు లేకుండా పడుకోవడం వల్ల మెడ, వెన్నెముకపై ఒత్తిడి తగ్గుతుంది. ఈ యాంగిల్ మెడను అసహజ కోణాలలో ఉంచకుండా నిరోధిస్తుంది. దీనివల్ల వెన్నెముక రక్త ప్రసరణ సక్రమంగా జరుగుతుంది. అంతేకాకుండా మెడ, వెన్నెముక నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే దిండులేకుండా పడుకోవడం ఒక్కటే అన్ని వేళలా పరిష్కారం కాకపోవచ్చు. బోర్లా పడుకునే అలవాటు ఉన్నవారికి మాత్రం ఇది చక్కగా పనిచేస్తుంది. పక్కమీద, వెల్లకిలా పడుకునేవారికి సౌకర్యంగా అనిపించకపోవచ్చు. అలాంటప్పుడు తల, మెడ, వీపు భాగాలను సమాంతరంగా ఉంచే తక్కువ ఎత్తు కలిగిన సన్నని దిండును ఉపయోగించడం ఉత్తమం.

# వేళ్ల మధ్య దురద, పగుళ్లు ఇలా పోగొట్టుకోండి..



వర్షాకాలం వచ్చిందంటే చాలు, వాతావరణంలో తేమ పెరిగి అనేక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. వీటిలో సాధారణంగా కనిపించే ఒక సమస్య కాలి వేళ్ళ మధ్య ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా పాదం పగు ళ్లు. దీనివల్ల చాలాసార్లు కాలి వేళ్ళ మధ్య విపరీతమైన దురద వస్తుంది, చర్మం పగులుతుంది. ఈ సమస్య నుంచి ఉపశమనం పొందడానికి కొన్ని ఇంటి చిట్కాలు పాటిస్తే చాలు.

ఆవాల నూనె, వెల్లుల్లి : 2-3 వెల్లుల్లి రెబ్బలను ఆవాల నూనెలో వేసి వేడి చేయాలి. చల్లారిన తర్వాత ఈ నూనెను కాలి వేళ్ళ మధ్య రాయాలి. ఆవాలు, వెల్లుల్లిలో ఉండే యాంటీ-ఫంగల్, యాంటీ-బ్యాక్టీరియల్ గుణాలు పగుళ్లను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి. ఈ పద్ధతిని సాధారణంగా చాలా మంది ఉపయోగిస్తారు.

రావి చెట్టు బెరడు నీరు : రావిచెట్టు ఎండుబెరడునునీటిలో మరిగించాలి. ఆ గోరువెచ్చని నీటితో రోజుకు రెండుసార్లు 10-15 నిమిషాల పాటు పాదాలను కడగాలి. రావి బెరడులో యాంటీసెప్టిక్ గుణాలు ఉంటాయి, ఇవి గాయాలను, ఇన్‌ఫెక్షన్లను వేగంగా నయం చేస్తాయి.

పసుపు, కొబ్బరి నూనె : 1 చెంచా పసుపులో కొద్దిగా కొబ్బరి నూనె కలిపి పేస్ట్‌గా చేసి, పగుళ్లు లేదా ఇన్‌ఫెక్షన్ ఉన్న చోట రోజుకు రెండుసార్లు రాయాలి. పసుపు ఇన్‌ఫెక్షన్లను తొలగిస్తుంది కొబ్బరి నూనె తేమను అందించి చర్మం పొడిగా మారకుండా చూస్తుంది.వేప ఆకుల మరిగించిన నీరు : 10-15 వేప ఆకులను నీటిలో మరిగించి, ఆ నీటితో రోజుకు రెండుసార్లు పాదాలను కడగాలి. వేపకు శక్తివంతమైన యాంటీబ్యాక్టీరియల్, యాంటీఫంగల్ గుణాలు ఉన్నాయి, ఇవి చర్మ సమస్యలను దూరం చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి.

# పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలం



ఈ సీజన్‌లో సహజసిద్ధంగా లభించే పుట్టగొడుగుల్లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పుట్టగొడుగుల్లో సెలీనియం, విటమిన్ సి, కోలిన్ వంటి యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. యాంటీ ఆక్సిడెంట్లతో పాటు, పుట్టగొడుగుల్లో ప్రోటీన్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఫైబర్ కూడా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిసి కణం, కణజాల నష్టాన్ని నిరోధించడంలో సహాయ పడతాయి. రోగనిరోధక వ్యవస్థకు మద్దతు ఇస్తాయి. ఇందులో ఉండే విటమిన్ డి ఎముకలు, కీళ్ల సమస్యల పరిష్కారానికి దోహదపడుతుంది. పుట్టగొడుగుల్లో ఎర్గోస్టెరాల్ అనే 'ప్రోవిటమిన్' ఉంటుంది. ఇవి సూర్యరశ్మికి గురైన తర్వాతవిటమిన్ డిగా మారుతుంది. విటమిన్ డి సాంద్రతను పెంచడంలో ఇది సహాయపడుతుంది. పుట్టగొడుగుల్లో యాంటీ ఆక్సిడెంట్లు, బి-కాంప్లెక్స్ విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. బీటా-గ్లూకాన్ అనేది పుట్టగొడుగుల్లో సాధారణంగా కనిపించే ఒక కరిగే ఫైబర్. ఈ కరిగే ఫైబర్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంతో పాటు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. పుట్టగొడుగుల్లో గ్లూటాతియోన్, విటమిన్ సి, సెలీనియం వంటి యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి చర్మంపై ముడతలు రాకుండా సహాయపడతాయి.

# పోలవరం నిర్వాసితుల పరిస్థితి దారుణం

## ఏటా హామీలే తప్ప ఆదుకునే ప్రయత్నం లేదు

## వరదలు ముంచెత్తినా పట్టింపు లేని పాలకులు



ఏలూరు: ఉమ్మడి ఎపిలో పోలవరం మొదలయినా, రాష్ట్రం విడివడి 12 ఏళ్లు దాటినా పోలవం నేటికీ కలగానే మగిలింది. పాలకుల చిత్తశుద్ధి లోపం, అవినీతి, కాంట్రాక్ట్ సంస్థల మోసాల కారణంగా పోలవరం నిర్మాణ కాలం పెరుగుతూనే ఉంది. ఇప్పుడు 2027 నాటికి పూర్తి చేస్తామని ప్రస్తుతు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. జగన్ ఐదేళ్ల కాలంలో దానితో ఆడుకున్నారు. ఇకపోతే దశాబ్దాలుగా పోలవరం ప్రాజెక్టు అనేక పార్టీలకు ఎన్నికల హామీగా ఉంటోంది. గత ప్రభుత్వం కూడా 2019 నాటికే ప్రాజెక్టు పూర్తి చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పింది. కానీ దానికి తగ్గట్టుగా పనులు చేయలేకపోయింది. ఐదేళ్లు దాటిన వైసిపి ప్రభుత్వం కూడా హామీని నిలబెట్టుకోలేదు. 2021 నాటికే పోలవరం ప్రాజెక్టు నుంచి నీళ్లిస్తామని చెప్పినా నెరవేరలేదు. కానీ ఇప్పుడు దానిని మరో ఏడాదికి పొడిగించింది. ఓ దశలో ఎప్పటికిపూర్తవుతుందో అన్న సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పునరావాస ప్యాకేజీ పెద్ద సమస్యగా మారింది. వీరికి పరిహారం ఇస్తే ఖాళీ చేయడానికి పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులు సిద్దంగా ఉన్నారు. ప్యాకేజీ ఇవ్వకుండా ఖాళీ చేయకూడదని ఎ.పి హైకోర్టు కూడా ఆదేశించింది. మొత్తంగా పోలవరం ప్రాజెక్టు వ్యవహారం పెద్ద ప్రహసనంగా మారుతోంది. కేంద్ర ప్రభుత్వం చేతులు దులుపు కోవడానికి యత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దానిని నిలదీసి, నిధులు రాబట్టడంలో విఫలమవుతోంది. బాధితులు మాత్రం నిలువు నీళ్లలో, ఇప్పుడు వరదల సమయంలో చీకట్లో కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ సంగతి ఆ తర్వాత ప్రస్తుతం వరదల సమయంలో సహాయక చర్యలు చేపడదామనే ఆలోచన కూడా ప్రభుత్వాలకు రావడం లేదు. దీంతో కొద్దిపాటి వరదలకే ఊళ్లన్నీ జలమయమవుతున్నాయి. కాఫర్ డ్యామ్ మూసేశాక బ్యాక్ వాటర్ మూలంగా వంద గ్రామాలు జలదిగ్బంధంలో ఇరుక్కుంటున్నాయి. మాట తప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరు మూలంగా మన్యం వాసులు బాధితులుగా మిగిలారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు సహా అందరూ నానా ఇబ్బందులు పడుతున్నారు. సహజంగా జులై మధ్య నుంచి ఆగస్టు ఆఖరు వరకూ గోదావరికి ఉధృతంగా వరద తాకిడి ఉంటుంది. ఈసారి సీజన్ ప్రారంభంలోనే వరదల ప్రభావం కనిపిస్తోంది. ఇది రాబోయే నెల రోజుల పాటు మరింత తీవ్రంగా ఉండే ప్రమాదం ఉంది. అదే జరిగితే నిర్వాసితులు అనేక అవస్థలు పడాల్సి వస్తుంది. గతంలో గోదావరికి పెద్ద వరదలన్నీ ఆగస్టులోనే వచ్చాయి. కాబట్టి వచ్చే నెల పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు అత్యంత కష్టకాలం. ఇప్పటికే అవకాశం ఉన్నవారంతా ఒడ్డుకు చేరారు. కానీ గిరిజనలకు మాత్రం కాలనీలు సిద్ధం చేయక, ప్యాకేజీ అందక వరదల్లోనే గడపాల్సిన దుస్థితి దాపురించింది. ఇప్పుడు వరదల్లో వారికి రవాణా సదుపాయాలు కూడా లేవు. నిత్యావసర సరుకులు కూడా అందుబాటులో ఉంచలేదు. గత ఏడాది ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా ఏర్పడిన సమస్యలపై ముంపు బాధితులు ఆందోళన వ్యక్తం చేశారు. అప్పట్లో అధికారులు తప్పిదాన్ని అంగీకరించారు. ఈసారి కూడా గత ఏడాది అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకున్నట్టు లేదు. ఉద్దేశ పూర్వకంగానే ఇలా వ్యవహరిస్తున్నారు. ఆహార పదార్థాలు, కిరోసిన్ వంటివి అందుబాటులో ఉంచడం మీద శ్రద్ధ పెట్టడంలేదు. ఇప్పటికైనా యంత్రాంగం కదలాలి. నిర్వాసితులకు నిత్యావసరాలు పంపిణీ చేయాలి. పడవలు ఏర్పాటు చేసి రవాణా సదుపాయం కల్పించాలి. వరద సహాయక చర్యలు సమగ్రంగా చేపట్టాలి. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో పునరావాస ప్యాకేజీ అమలుకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. దానికి భిన్నంగా సాగితే పోలవరం నిర్వాసితుల ఆగ్రహాన్ని ప్రభుత్వం చవిచూడాల్సి ఉంటుంది. చట్ట ప్రకారం జాతీయ హోదా ఉన్న ప్రాజెక్టుని నిర్మాణ వ్యయంపై పరిమితులు విధించడం మానుకోవాలి. గత కొన్నేళ్లుగా వరద బాధలను, నిర్వాసితులను ఆదుకోవాల్సిన అవసరం గురించి మొత్తుకుంటున్నా పాలకులు మిన్నకున్నారు. చట్టాన్ని ప్రభుత్వమే యథేచ్ఛగా ఉల్లంఘిస్తూ రాష్ట్ర ప్రజల అవసరాల కోసం సర్వం వదిలిపోతున్న వారి జీవితాలతో ఆడుకుంటున్నట్టు కనిపిస్తోంది.

# సానుకూల దృక్పథం ఆరోగ్యానికి శ్రీరామరక్ష

తిరుమల, : పాజిటివ్ థింకింగ్..అంటే సానుకూల దృక్పథం అని అర్థం. అంటే మనం ఎల్లవేళలా సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలి. దీనిని అలవాటు చేసుకోవాలి. అప్పుడు ఆరోగ్యం మన ఆధీనంలో ఉంటుంది. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరిం చారు.రోజూ కనీసం అర గంట... ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని సూచించారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సరిగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మన శరీరం లోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. .మన శరీరం లోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగగ్రస్థులం అవుతాం. మరి మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా అవుతాం.అందుకే ఋషులు అంటారు... 'మనం రోజూ జీవిస్తున్నాం అని అనుకుంటున్న మూర్ఖులం... నిజానికి మనం రోజూ కొద్దీ కొద్దీగా మరణిస్తున్నాం. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గినట్టా? పెరిగినట్టా?... మనం ప్రతి రోజూ...నెగెటివ్ ఎనర్జీలతో కొద్ది కొద్దిగా మరణిస్తున్నామన్న చేదు నిజాన్ని త్వరగా గ్రహించాలి. మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి.

# పోలీసులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు




పెద్దపల్లి: సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంటకు చెందిన ఎరుకొండ వినోద్‌ను సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ అకారణంగా కొట్టారని అతని తల్లి ఏరుకొండ సరోజన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు.

అనంతరం పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వినోద్ భార్య హర్షిత, కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడారు. భూమి గెట్ల వివాదంలో పోలీసులు వినోద్ ను తీసుకెళ్ళి తీవ్రంగా కొట్టారని విలపించారు. విచక్షణ రహితంగా వినోద్ ను కొట్టిన సుల్తానాబాద్ సీఐ, ఎస్ఐ పై చట్టపరమైన చర్యలు తీసుకుని న్యాయం చేయాలని వారు కోరారు.

# రూటు మార్చేసిన గోపీచంద్.. స్టంట్ మాస్టర్‌తో కొత్త సినిమా..!



గతేడాది బీమా, విశ్వం సినిమాలతో ప్రేక్షకులకు హాయ్ చెప్పాడు గోపీచంద్. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద గోపీచంద్ అభిమానులు, మూవీ లవర్స్‌ను నిరాశ పరిచాయి. ప్రస్తుతం గోపీచంద్ ఘాజీ ఫేం సంకల్ప్‌రెడ్డి డైరెక్షన్‌లో చేస్తున్న సినిమాపై ఫోకస్ పెట్టాడు. ఈ మూవీ ప్రొడక్షన్ దశలో ఉంది. కాగా ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్లే కంటే ముందే గోపీచంద్ మరో సినిమాను గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశాడంటూ ఓ వార్త ఇప్పుడు నెట్టింట హల్ చల్ చేస్తోంది. ఇంతకీ ఈ సారి గోపీచంద్ సినిమా చేయబోతుందెవరితోనో తెలుసా..? పాపులర్ ఫైట్ మాస్టర్ వెంకట్‌తో ఈ సినిమా ఉండబోతుందట. ఈ మూవీతో వెంకట్ డైరెక్టర్‌గా మారబోతుండటం విశేషం. హై ఆక్టేన్ యాక్షన్ ఎలిమెంట్స్‌తోపక్కా మాస్ ఎంటర్‌టైనర్‌గా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. డాకు మహారాజ్, భగవంత్ కేసరి సినిమాలకు అదిరిపోయే స్టంట్స్ కంపోజ్ చేశాడు వెంకట్. ఈ ఫైట్ మాస్టర్ చెప్పిన స్క్రిప్ట్ నచ్చడంతో వెంటనే ఓకే చెప్పేశాడట గోపీచంద్. ఈ చిత్రాన్ని యాత్ర, యాత్ర 2 లాంటి పొలిటికల్ బయోపిక్స్ తెరకెక్కించిన 70 ఎంఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనుందని సమాచారం. అన్నీ అనుకున్నట్టుగా కుదిరితే ఆగస్టు 9వ తేదీన ఈ సినిమా ప్రకటన కూడా ఉండనుందని తెలుస్తోంది. మొత్తానికి గోపీచంద్ ఈ సారి ఫైట్ మాస్టర్ చెప్పిన కథతో సిల్వర్ స్క్రీన్‌పై ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడన్నది సర్వత్రా ఆసక్తికరంగా మారింది. కొత్తదనంతో కూడిన సినిమాను ప్రేక్షకులకు అందించాలని చూస్తున్న గోపీచంద్ మరి ఈ సారి రూట్ మార్చి స్టంట్ మాస్టర్‌తో చేయబోతున్న సినిమా ఎలా ఉండబోతుందో చూడాలి.


# గోవాలో అలనాటి తారల సందడి





ఒకే స్కూల్ లో చదువుకున్న పూర్వ విద్యార్థులు, ఒకే కాలేజీలో చదువుకు స్టూడెంట్స్ పదేళ్ళకో, పాతికేళ్ళకో ఒకసారి కలుసుకుని అప్పటి విశేషాలను తలుచుకోవడం, ఆనాటి సంఘటనలను నెమరవేసుకోవడం సహజం. విశేషం ఏమంటే సినిమా తారలూ అందుకు మినహాయింపు కాదు. చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ వంటి స్టార్స్ సౌతిండియాలోని తమ సమకాలీనులతో కలిసి ఎయిటీస్ రీ-యూనియన్ పేరుతో గెట్ టు గెదర్ నిర్వహిస్తుంటారు. ఒక్కోసారి ఒక్కో థీమ్ ను పెట్టుకుని దానికి తగ్గట్టుగా డ్రసులు వేసుకుంటారు. హాయిగా మంచి పార్టీ జరుపుకుంటారు. విశేషం ఏమంటే బహుశా ఇదే స్ఫూర్తితో కావచ్చు...
తొంభైల నాటి తారలు సైతం ఇలాంటి ఓ రీ-యూనియన్ ను ఇటీవల గోవాలో జరుపుకున్నారు. ఇందులో అప్పటి హీరోలు, హీరోయిన్లు మాత్రమే కాదు... దర్శకులు సైతం హాజరయ్యారు. ఈ తొంభై దశకం వెండితెర హీరోలు, హీరోయిన్ల రీ-యూనియన్ లో జగపతిబాబు, శ్రీకాంత్, ప్రభుదేవా, కె.ఎస్. రవికుమార్, శంకర్, లింగుస్వామి, మోహన్ రాజా తదితరులు పాల్గొన్నారు. అలానే అలనాటి అందాల భామలు మీనా, సిమ్రాన్, ఊహ, సంఘవి, మాళవిక, సంగీత, రీమాసేన్, మహేశ్వరి, శివరంజనీ ఈ పార్టీకి హాజరయ్యారు. వీరంతా గోవాలో బీచ్ పార్టీలో ఫుల్ ఎంజాయ్ చేశారు. ఉషోదాయాలను, సాయం సంధ్యలను ఎంచక్కా తమ తోటి నటీనటులతో కలిసి ఫోటోలు దిగి, ప్రతి ఒక్కరూ రీ-బూట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.

# అక్షయ్ కుమార్ బిజినెస్ భలే బాగుందిగా..



సినీ నటులు సినిమాలతో పాటు ఇతర మార్గాల్లో కూడా తమ ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎప్పటికప్పుడు కొత్త రూట్లు వెతుక్కుంటారు. బ్రాండ్ ఎండార్స్‌మెంట్లు, ఫ్యాషన్ లైన్‌లు, ఫుడ్ బ్రాండ్లు ఇలా విభిన్న రంగాల్లోకి అడుగుపెడతారు. అలాంటి వ్యాపార చాతుర్యం చూపిస్తున్నవారిలో బాలీవుడ్ స్టార్ అక్షయ్ కుమార్ ముందు వరుసలో ఉన్నారు. తాజాగా ఆయన ఒక క్రేజీ బిజినెస్ ద్వారా వార్తల్లో నిలిచారు. అదే రియల్ ఎస్టేట్ ట్రేడింగ్. తక్కువ ధరకు ఫ్లాట్లు కొనుగోలు చేసి, మార్కెట్ విలువ పెరిగిన తర్వాత వాటిని అమ్మేస్తూ భారీ లాభాలను గడిస్తున్న ఆయన, ఈ రంగంలో తన తెలివితేటలతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు.ఇటీవల అక్షయ్ కుమార్ ముంబై బోరివలి ప్రాంతంలో ఉన్న రెండు అపార్ట్‌మెంట్లను రూ. 7.10 కోట్లకు అమ్మారు. ఈ ఫ్లాట్లు ఆయన 2017లో కొనుగోలు చేశారు. కాలక్రమేణా వీటి విలువ భారీగా పెరగడంతో ఇప్పుడు సుమారు 92% లాభంతో విక్రయించగలిగారు.మొదటి అపార్ట్‌మెంట్‌ను అక్షయ్ రూ. 3.02 కోట్లకు కొనగా, ఇప్పుడు అది రూ. 5.75 కోట్లకు అమ్మారు. స్టాంప్ డ్యూటీగా రూ.34.50 లక్షలు, రిజిస్ట్రేషన్ ఖర్చులు రూ.30,000 చెల్లించారు. రెండో అపార్ట్‌మెంట్‌ను రూ. 67.90 లక్షలకే కొనుగోలు చేసిన ఆయన, ప్రస్తుతం దాన్ని రూ. 1.35 కోట్లకు విక్రయించారు. ఇందులో స్టాంప్ డ్యూటీ రూ.6.75 లక్షలు, ఇతర రిజిస్ట్రేషన్ ఖర్చులు కూడా ఉన్నాయి. ఇది మాత్రమే కాదు. ఈ మార్చిలో అక్షయ్ కుమార్ అదే బోరివలి ఏరియాలోని మరొక రెండు ఫ్లాట్లను రూ.6.60 కోట్లకు విక్రయించారు. అలాగే, ఏప్రిల్‌లో ముంబై లోయర్ పరేల్ ప్రాంతంలోని ఓ ఆఫీస్ స్పేస్‌ను రూ.8 కోట్లకు అమ్మారు.ఈ వరుస ఆస్తుల విక్రయాలను చూస్తుంటే అక్షయ్ కుమార్ రియల్ ఎస్టేట్‌ను కేవలం హాబీగా కాకుండా సీరియస్‌బిజినెస్‌గాతీసుకుంటున్నట్టు స్పష్టంగా అర్థమవుతోంది. నటనతో పాటు ఇలా వ్యాపారంలోనూ విజయాలను సాధిస్తూ అక్షయ్ తనలోని మరో కోణాన్ని ప్రేక్షకులకు పరిచయం చేస్తున్నారు.కాగా, బాలీవుడ్ స్టార్ హీరోగా ఓ వెలుగు వెలుగుతున్న అక్షయ్ కుమార్ కొన్నేళ్లుగా అక్షయ్ పెద్దగా హిట్లు కొట్టడం లేదు. సూర్యవంశీ తర్వాత, హౌస్ ఫుల్ 5 తప్ప, మిగితా సినిమాలు పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి.

### రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ కొత్త చిత్రం..

కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టితో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక కొత్త చిత్రాన్ని నిర్మించబోతోంది. ఈ మేరకు చిత్ర నిర్మాణ సంస్థ సోషల్ మీడియా ద్వారా అధికారికంగా ప్రకటించింది. చిత్రానికి అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ విషయాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సోషల్ మీడియాలో తెలుపుతూ.. "అన్ని తిరుగుబాటులకు యుద్ధరంగమే ఆధారం కాదు. కొన్ని విధిచేత ఎంపిక చేయబడతాయి, ఇది ఒక తిరుగుబాటుదారుని కథ" అంటూ పోస్ట్ చేసింది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తుండగా, సాయి సౌజన్య కూడా ఈ నిర్మాణంలో పాలుపంచుకుంటుంది. ఫార్చ్యూన్ 4 సినిమాస్ శ్రీకర స్టూడియోస్ ఈ ప్రాజెక్ట్‌లో భాగమవుతున్నాయి. రిషబ్ శెట్టి చివరిగా 'కాంతార' చిత్రంతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ఆయన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో కలిసి పనిచేయడం, మరియు అశ్విన్ గంగరాజు దర్శకత్వం వహించడం ఈ సినిమాపై భారీ అంచనాలను పెంచాయి. సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి.





# అందం కోసం అలా చేయడం తప్పేం కాదు



'ఈ రోజుల్లో అందంగా కనిపించేందుకు ప్రతి ఒక్కరూ కాస్మోటిక్ సర్జరీలు చేయించుకుంటున్నారు. అదేం తప్పు కాదు. అయితే.. ఈ విషయంలో మహిళలను మాత్రమే బ్లేమ్ చేయలేం. కాస్మొటిక్ సర్జరీలను ఆశ్రయిస్తున్న పురుషులు ఈ రోజుల్లో చాలామంది ఉన్నారు. అంతెందుకు సినీ పరిశ్రమలోనే అలాంటి వాళ్లు కోకొల్లలు.' అంటూ బాంబ్ పేల్చారు ఒకనాటి బాలీవుడ్ అందాలతార కాజోల్. ఆమె నటించిన 'సర్ జమీన్' చిత్రం రీసెంట్‌గా ఓటీటీలో విడుదలైంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అందం, గ్లామర్ గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు కాజోల్. 'అందం లేనివాళ్లు అందంగా కనిపించాలని కోరుకోవడంలో తప్పేంలేదు. కెమెరా ముందు నటించే అవకాశం ఉన్నప్పుడు, అందం కోసం కొన్ని ప్రయత్నాలు చేయడం సమర్ధనీయమే. అలాంటి వారిని జడ్జ్ చేయకూడదు.' అని హితవు పలికారు కాజోల్. వయసు గురించి మాట్లాడుతూ 'ఈ మధ్య నా వయసు కొందరు సోషల్ మీడియావాళ్లకు సమస్యగా మారింది. నా దృష్టిలో ఏజ్ అనేది ఓ నంబర్ అంతే. జీవించడానికి నాకెన్నో అద్భుతమైన సంవత్సరాలు ఇంకా మిగిలివున్నాయి.' అంటూ పేర్కొన్నారు కాజోల్.


# భారీ రన్‌టైంతో కూలీ, వార్ 2..!






ఒకవైపు స్టార్ నటుడు విజయ్ దేవరకొండ కింగ్‌డమ్ అంటూ ఒక రోజు ముందుగానే బాక్సాఫీస్ వద్ద సందడి చేయబోతున్నాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో రాబోతున్న ఈ చిత్రం స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతుంది. అయితే ఈ సినిమా అనంతరం ఇండిపెండెన్స్ డే కానుకగా రెండు పెద్ద సినిమాలు థియేటర్‌లలో సందడి చేయబోతున్నాయి. ఒకవైపు తమిళం నుంచి కూలీ అంటూ రజనీకాంత్ రాబోతుండగా.. హృతిక్ రోషన్ వార్ 2 అంటూ దీంతో ఈ రెండు సినిమాల మధ్య గట్టి పోటీ నెలకొనబోతుంది.
ఒకవైపు కూలీ సినిమాకు లోకేష్ కనగరాజ్ దర్శకత్వం వహించడం.. నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, ఆమిర్ ఖాన్ వంటి భారీ తారగణం ఉండటంతో ఈ సినిమాకు తమిళంతో పాటు తెలుగు, కన్నడలో మంచి బజ్ ఏర్పడింది.
మరోవైపు వార్ 2 సినిమాలో హృతిక్ రోషన్‌తో పాటు టాలీవుడ్ అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ కీలక పాత్రలో నటించడం అయాన్ ముఖర్జీ ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు యష్ రాజ్ బ్యానర్ నిర్మించడం నార్త్‌లో మంచి బజ్ వచ్చింది.
అయితే ఈ రెండు సినిమాలు ఒకేరోజు వస్తుండటం మువీ లవర్స్‌కి పండగనే చెప్పాలి. మరోవైపు ఈ సినిమా రన్ టైంకి సంబంధించి ఒక వార్త వైరల్‌గా మారింది. కూలీ సినిమా 2 గంటల 50 నిమిషాల రన్‌టైంతో రాబోతుంటే.. వార్ 2 ఏకంగా 3 గంటల రన్‌టైంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. దీంతో ఏ సినిమా ఎలా ఉంటుందా అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఓజీ కోసం వన్స్‌మోర్ అంటోన్న పవన్ కల్యాణ్..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. పొలిటికల్ కమిట్‌మెంట్స్ కారణంగా ఆలస్యమవుతూ వచ్చిన సినిమాలు ఒక్కోటిగా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. ఇప్పటికే విడుదలైన హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. ప్రస్తుతం ఉస్తాద్‌భగత్ సింగ్, ఓజీ సినిమాలను కూడా పూర్తి చేయడంపైనే తన ఫోకస్ అంతా పెట్టాడు. అయితే కెరీర్‌లో తొలిసారి పవన్ కల్యాణ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడని తెలిసిందే. నిర్మాత ఏఎం రత్నం విజ్ఞప్తి మేరకు పవన్ కల్యాణ్ హరిహరవీరమల్లు కోసం ప్రమోషనల్ ఈవెంట్స్‌కు ఎక్కువ సమయం కేటాయించాడు. కాగా సుజిత్ డైరెక్షన్‌లో నటిస్తున్న ఓజీ కోసం కూడా ఇదే రూట్‌ను ఎంచుకోబోతున్నాడట. ఓజీపై బజ్‌ను మరింత పెంచేలా ఇంటర్వ్యూల్లో పాల్గొనాలని ప్లాన్ చేస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది. మరి ఇదే నిజమైతే సినిమా గురించి ఎలాంటి విషయాలు ప్రేక్షకులు, అభిమానులతో షేర్ చేసుకుంటాడనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215